# వెలమ వైజయంతి

సంపుటి - 32 సంచిక - 9 సెప్టెంబర్ - అక్టోబర్ 2022 వెల రూ. 5/-







## ఎన్నికైన 'ఐవా' నూతన కార్యవర్గం 2022 - 2025





**PROF : VELCHALA PRAVEEN RAO**
VICE CHANCELLOR

**PROFESSOR JAYASHANKAR
TELANGANA STATE
AGRICULTURAL UNIVERSITY,
RAJENDRANAGAR,
HYDERABAD, INDIA**

## PIONEER LEADERS NEVER RETIRE

***PROFESSOR VELCHALA PRAVEEN RAO BELONGS TO THIS CATEGORY. HE IS ADVENTEROUS-DRIVEN TO KEEP SEEKING BIGGER AND BETTER ROLES, PRODUCTS AND EXPERIENCE. HE IS KNOWN FOR BEING A TIRELESS PROFESIONAL AND HELPFUL CO WORKER. HE INSPIRES A TEAM TO VENTURE INTO UNCHARTERED TERRITORY. WE GET CAUGHT UP IN THEIR PASSION TO GROW, EXPAND AND EXPLORE.NOTHING BUT THE BEST, THAT'S WHAT HE ALWAYS GAVE. HIS TEAMWORK AND DEDICATION TO HIS STAFF ARE GREATLY APPRECIATED. HE IS AN AMAZING LEADER. LAST BUT NOT LEAST WE NEED TO MENTION THE SUPPORT OF HIS LOVING WIFE PUSKUR MADHAVI, BEAUTIFUL DAUGHTER MITHILA RAO AND SON IN LAW BONGU BHADRINATH OTHER WISE IT WOULD HAVE BEEN DIFFICULT.WE WISH YOU ALL THE BEST IN YOUR NEXT ADVENTURE.WISHING YOU ALL HAPPINESS AND PROSPERITY.***



**From PUSKUR RANGA RAO GARI FAMILY, HAJIPUR, DISTRICT: MANCHERIAL**

Email : allindiavelamaassociation@gmail.com/
allindiavelamaassociation@yahoo.in
Website : www.aiva.org.in

సంపుటి : 32 సంచిక : 9 సెప్టెంబర్ - అక్టోబర్ 2022

## సంపాదక మండలి

| | | |
|---|---|---|
| శ్రీ అర్రాడి దివాకర్ రావు | : ఛైర్మెన్ | 9391372407 |
| శ్రీ బల్మూరి జగన్మోహన్ రావు | : కన్వీనర్ | 9989556804 |
| శ్రీమతి గోన శ్రీలత | : కో-ఆర్డినేటర్ | 9618427427 |
| శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి | 9581781234 |

## కార్యాచరణ కమిటీ

| | |
|---|---|
| శ్రీ కృష్ణమనేని పాపారావు | : అధ్యక్షులు |
| శ్రీ తాండ్ర శ్రీనివాసరావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీ నీలగిరి దివాకర్ రావు | : ఉపాధ్యక్షులు |
| శ్రీమతి గోన శ్రీలత | : ఉపాధ్యక్షులు |
| శ్రీ పూస్నూరు శ్రీకాంత్ రావు | : ప్రధాన కార్యదర్శి |
| శ్రీ చెప్యాల హరీశ్ రావు | : కోశాధికారి |
| శ్రీ వద్దేపల్లి దామోదర్ రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ నడిపల్లి వెంకటేశ్వర్‌రావు | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీమతి కోట్ల వీణ | : కార్యనిర్వాహక కార్యదర్శి |
| శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు | : మాజీ అధ్యక్షులు |

## కార్యవర్గ సభ్యులు

1. గోనె శ్రీనివాసరావు
2. గొట్టిముక్కుల భాస్కర్ రావు
3. మణికొండ కేశవ రావు
4. పోల్సాని రవీందర్ రావు
5. కోట్ల నరేందర్ రావు
6. ఎట్టపు మధుసూధన్ రావు
7. చెన్నమనాని రామ్మోహనరావు
8. పుజ్జిని కిషన్ రావు
9. బల్మూరి ఆనందరావు
10. గన్నమనేని కృష్ణ ప్రవీణ్ రావు
11. బల్మూరి జగన్ మోహన్ రావు
12. చిట్నేని సంజీవరావు
13. కోదాటి మాధవరావు
14. దాదన్నగారి సందీప్ కుమార్
15. అల్లాడి రాజేందర్ రావు
16. పడకంటి షర్మిల
17. బొంత గోమతి
18. చింతల ఉదయ శ్రీ

### ఈ పత్రికలో వ్యాపార ప్రకటనల రేట్లు :

**వెనుక కవర్ :** రూ. 9,450/1; 2,3 **లోపలి కవర్లు:** రూ. 7,350/1; **సెంటర్ పేజీలు 4 పేజీలు :** రూ. 16,800/-: (సెంటర్ పిన్నింగ్ ప్రకటనకు తప్పకుండా 4 పేజీలు బుక్ చేసుకోవాలి)
**లోపలి 1 పేజి :** రూ. 4,200/-: **అరపేజి :** రూ. 2,100/-;
**పావుపేజి :** రూ. 1050/-; జిఎస్‌టి 5%తో కలుపుకొని.

### ముద్రణ మరియు ప్రచురణ కర్త

అఖిల భారత వెలమ సంఘం, రిజిస్టర్ నెం. 367/74, హిమాయత్‌నగర్, హైదరాబాద్-500 029 వారి కొరకు మరియు వారి తరపున ప్రధాన కార్యదర్శి ఈ 'వెలమ వైజయంతి' సంచికను ముద్రించారు మరియు ప్రచురించారు.

**ముద్రించిన వారు : సూర్యా గ్రాఫిక్స్**, హైదరాబాద్
ఫోన్ : 9849022838, 040-2760 3339

**చిరునామా : 'వెలమ వైజయంతి'**
అఖిల భారత వెలమ సంఘం, 3-6-432,
హిమాయత్‌నగర్, హైదరాబాద్-29. ఫోన్ : 040-27637694

## విషయ సూచిక

### ముఖచిత్రం : కొలువుదీరిన కొత్త కార్యవర్గం

సంచిక- 9 / సెప్టెంబర్ - అక్టోబర్ 2022

అధ్యక్షులవారి అభిలాష .... 4
కొత్త కార్యవర్గం కొలువుదీరిన వేళ-పరిచయాలు .... 5
ఐవా ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు .... 11
ఉగాది పురస్కారాలు .... 12
జీవన గమనంలో .... 13
ఐవా ఆధ్వర్యంలో దసరా వేడుకలు .... 14
ఐవాలో బతుకమ్మ సంబరాలు .... 15
స్వర్గీయ పొట్లపల్లి రామ్మోహన్ రావు సంస్మరణలో .... 16
రాజ్యసభకు దామన్న .... 18
మెడిసిన్‌లో మేటి డా॥ మరికంటి ఆదర్శ్ .... 19
ఖిలావనపర్తిలో కళ్యాణ మండప ప్రారంభోత్సవం .... 20
క్లాట్‌లో నిమ్మాని రిషితారావు .... 21
పోటీ పరీక్షలకు చేయూత .... 22
బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి హరీష్ రావు .... 24
దాత శ్రీ పొనుగోటి శ్రీ రంగారావు .... 31
ప్రెస్‌క్లబ్ ఇసి మెంబర్‌గా బాపురావు .... 32
నీట్ పిజీలో చింతపల్లి ఉదయశ్రీకి ర్యాంకు .... 33
నీట్‌లో సత్తా చాటిన డా॥ సింధూర .... 34
వరంగల్ వెలమ సంఘ కార్యవర్గం ఏకగ్రీవం .... 35
ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌గారి ఔదార్యం .... 36
ఎమ్ఆర్‌సిఓజిలో మెరిసిన డా॥ అనూష రావు .... 37
వరదవెల్లి వెలమ సంఘం ఆత్మీయ సమ్మేళనం .... 38
పుస్తక సమీక్ష .... 41



## అధ్యక్షులవారి అభిలాష

### గౌరవ 'ఐవా' సభ్యులు, వెలమ బంధువులందరికీ నా హృదయపూర్వక నమస్సులు

విశ్వవ్యాప్తంగా వెలమ సమాజాభివృద్ధికి, సంక్షేమానికి ఎన్నో సంఘాలున్నా గట్టి పునాది మాత్రం హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న అఖిల భారత వెలమ సంఘం (ఐవా) అని ఖచ్చితంగా చెప్పవచ్చు. గొప్పదైన మన ఈ సంఘానికి గత నెలలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో నాపై విశ్వాసముంచి అధ్యక్షుడిగా ఎన్నుకొని బాధ్యతలను అప్పగించినందులకు మొదటగా మీ అందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ఎన్నికల్లో మీరంతా ఉత్సాహంగా పాల్గొన్న తీరే మన వెలమ సమాజాభివృద్ధికై మీకున్న చిత్తశుద్ధికి, ప్రగాఢ ఆకాంక్షకి తార్కాణం.

మొదటగా మేము అనుకున్న విధంగానే సేవాతత్పరత, ఉత్సుకత, నిబద్ధత కలిగిన వారినే నా ప్యానెల్‌లో నియమించుకోవడం జరిగింది. నా టీం సభ్యులందరికీ వెన్నుదన్నుగా నిలిచి, మన వెలమ సమాజానికి సేవలందించే భాగ్యాన్ని కలిగించి, ఆశీస్సులతో ఆశీర్వదించిన మీ అందరికీ నా తరపున మరియు మా కార్యవర్గం పక్షాన పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతాభినందనలు తెలియజేస్తున్నాను.

2022-2025 మూడు సంవత్సరాల కాలపరిమితికి పదవీ బాధ్యతలు చేపట్టిన మా ఈ నూతన కార్యవర్గం ముందు ఎన్నో పెను సవాళ్లు ఆహ్వానం పలుకుతున్నట్లున్నవి. అలాగే ఈ సవాళ్ళతో పాటు వెలమల శ్రేయస్సుకొరకు తక్షణమే చేపట్టాల్సిన సంక్లిష్టమైన పనులు ఎదురుచూస్తున్నట్లుగా ఉన్నది. ఇట్టి సమస్యలను సత్వరమే అధిగమించేందుకు అవశ్యం మీ సహాయ సహకారాలను అర్థిస్తున్నాను. విజయపథంలో నిరాటంకంగా అనుకున్న పనులు ఏ అవరోధాలు లేకుండా కొనసాగడానికి సభ్యుల నిర్మాణాత్మక సలహాలను ఆహ్వానిస్తున్నాను. మన సమాజ అభ్యున్నతికి అహర్నిశలు అంకితభావంతో శక్తి వంచన లేకుండా మా టీం సభ్యులమందరం కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

ప్రాధాన్యత కలిగిన అంశమేమనగా ఏకపక్షంగా వ్యవహరించకుండా, మన సమాజ ఆకాంక్షలను నెరవేర్చడానికి కార్యవర్గంలో సమిష్టిగా తీసుకున్న నిర్ణయాలు కార్యరూపం దాల్చడానికి ప్రణాళికాబద్ధంగా, నిజాయితీగా, పారదర్శకంగా నిర్వహించాలని మా ప్రగాఢ ఆలోచన. ఆ వైపుగా మా కార్యవర్గం ప్రతిష్టాత్మకంగా నిర్ణయించడాన్ని నేను సగర్వంగా ప్రకటిస్తున్నాను. మన ఐవాకు అనుబంధంగా వివిధ ప్రాంతాల్లో (అంతర్జాతీయ స్థాయిలో, జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో, జిల్లాస్థాయిలో, మండల స్థాయిలో మొదలగునవి) నెలకొని ఉన్న మన వెలమ సంఘాలతో అనుసంధానంగా ఉంటూ, మన వెలమ సమాజ సంక్షేమార్థం ఐవా నిర్వహించే ప్రతి అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ, అలాగే ఎప్పటికప్పుడు మన ఈ పత్రిక ద్వారా సభ్యులందరి దృష్టికి తీసుకొనిరావడం జరగుతుంది. అంతేకాకుండా నిర్మాణాత్మక సలహాలు, సూచనలు అవసరం మేరకు మన సభ్యుల నుండి తప్పనిసరిగా స్వీకరించడం జరుగుతుంది. మన వెలమసమాజ పురోగతికి, ఐవా పటిష్టతకు కృషిచేస్తూ "న భూతో న భవిష్యతి" రీతిలో అందరి మన్ననలను పొందాలని నా అభిలాష.. ఆరాటం...ఆకాంక్ష.

*"సాధించాలనే సంకల్పం బలంగా ఉంటే...*
*విశ్వం మొత్తం ఏకమై మనకనుకూలంగా మారి సహకరిస్తుంది."*

మీ క్రిష్ణమనేని పాపారావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం



డా|| క్రిష్ణమనేని పాపారావు
అధ్యక్షులు, అఖిల భారత వెలమ సంఘం

# కృతజ్ఞతాభివందనాలతో...

అఖిల భారత వెలమ సంఘానికి 2022 - 2025 కాల పరిమితికి సంబంధించి గత సెప్టెంబర్ నెలలో జరిగిన ఎన్నికలలో తమ బాధ్యతగా ఐవా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నందులకు ధన్యవాదాలు. ఐవా సభ్యులు మాపై ఉంచిన బాధ్యతలను మా కార్యవర్గం సాయశక్తుల నిర్వర్తించి సంఘ పురోభివృద్ధికి, వెలమ సామాజిక వర్గ సంక్షేమానికి పాటుపడతామని తెలియజేస్తున్నాను. సంఘ సేవలను ఇంకా పెద్ద ఎత్తున విస్తరించి సంక్షేమ ఫలాలను ప్రతి వెలమ బంధువుకు చేరేలా చర్యలు చేపడతాము. గౌరవ సభ్యులు మా ఈ నూతన కార్యవర్గానికి అన్ని వేళలా సహాయ సహకారాలు అందిస్తూ సంఘ పురోభివృద్ధిలో పాలు పంచుకోగలరని మనవి.ఎన్నికలు అందరికీ ఆమోదయోగ్యంగా, విజయవంతంగా నడిపించినందులకు ఎన్నికల అధికారుల సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# కొత్త కార్యవర్గం కొలువైన వేళ - పరిచయాలు



అధ్యక్షులు

## క్రిష్ణమనేని పాపారావు

డా|| క్రిష్ణమనేని పాపారావు (పాపన్న) సిద్ధిపేట జిల్లాలోని పుల్లూరు గ్రామ వాస్తవ్యులు. వీరి తల్లిదండ్రులు

- శ్రీమతి విజయ, స్వర్గీయ క్రిష్ణమనేని వెంకట రామారావు గార్లు.
- సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్, కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో విద్యాభ్యాసాన్ని కొనసాగించారు.
- 1992 లో గుల్బర్గా విశ్వవిద్యాలయంలో మెకానికల్ ఇంజనీరింగ్, జెఎన్‌టియూ నుండి ఎం.టెక్ పూర్తి చేశారు. ప్రముఖ విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి పట్టా పొందారు.
- 1993 లో పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా నియమించబడ్డారు.
- అమెరికాలో ఉద్యోగం చేసి ఎంతో మందికి విద్య, ఉపాధి కోసం సహకారం అందించారు. నీటిపారుదల శాఖలోని వివిధ విభాగాల్లో సేవలందించారు.
- ఉమ్మడి రాష్ట్రంలో నీటి పారుదల శాఖలోని తెలంగాణ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించేందుకు తెలంగాణ నీటి పారుదల శాఖ ఇంజనీర్ల సంఘం అధ్యక్షుడిగా నియమించబడ్డ తర్వాత నాటి ప్రభుత్వ పెద్దలను ఒప్పించి న్యాయం చేకూర్చగలిగారు.
- 2005లో డిపార్ట్‌మెంటల్ బదిలీ ద్వారా రవాణాశాఖలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు తీసుకున్నారు.
- ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుగారి నాయకత్వంలో పని చేశారు.
- తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘాన్ని స్థాపించి ఫౌండర్ సెక్రటరీగా ఉంటూ సంయుక్త కార్యాచరణ కమిటీ ద్వారా నాడు ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతని వివరిస్తూ రాష్ట్రం మొత్తం పర్యటించారు.
- మహామహులు ప్రయత్నించినా సాధ్యంకాని తెలంగాణ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్స్ అసోసియేషన్ 2012లో స్థాపించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టి పురపాలక శాఖమంత్రి శ్రీ కల్వకుంట్ల తారక రామారావు గారి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు.
- తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత 2016లో ప్రాంతీయ రవాణా శాఖాధికారిగా పదోన్నతి పొందారు. 2019లో ఉప రవాణా కమీషనర్‌గా మళ్ళీ పదోన్నతి పొందారు.
- పిల్లలకు రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ సంబంధించిన పరిజ్ఞానాన్ని కలిపించాలనే సదుద్దేశంతో దాదాపు 2 కోట్ల వ్యయంతో కరీంనగర్ జిల్లాలోని తిమ్మాపూర్ నందు వారి నాన్నగారి జ్ఞాపకార్థంగా స్వర్గీయ క్రిష్ణమనేని వెంకట రామారావు చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కును నెలకొల్పడం జరిగింది.

## తాండ్ర శ్రీనివాస్ రావు



ఉపాధ్యక్షులు

వీరి స్వగ్రామం రాజన్న సిరిసిల్లా జిల్లాలోని నేరెళ్ల. ప్రస్తుతం హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. శ్రీ శ్రీనివాస్ రావు గారి సతీమణి శ్రీమతి కొండపల్లి హారిత. ఈ దంపతులకు ఇద్దరు సంతానం. కుమారుడు తాండ్ర సాత్విక్ అమెరికాలో ఎంఎస్ చేస్తుండగా, కుమార్తె తాండ్ర సరయు మల్లారెడ్డి మెడికల్ కాలేజీలో మెడిసిన్ చదువుతున్నది. ప్రస్తుతం తెలంగాణ ఐటీ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ ఛీఫ్ రిలేషన్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. గతంలో ఐసిఐసిఐ ఏరియా మేనేజర్‌గా పని చేశారు. గతంలో లయన్స్ క్లబ్ యాక్టివిటీస్‌లో పాల్గొన్నారు. ఐవాలో రెండు సార్లు కార్యవర్గ సభ్యుడిగా, ఒకసారి ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వర్తించారు. జెవిఆర్ హాస్టల్ కన్వీనర్‌గా, విద్యాదాన నిధికి ఛైర్మెన్‌గా పని చేశారు. వెలమ సమాజంలోని పేద విద్యార్థులకు వాన ( వెలమ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ), ఓవా ( ఓవర్సీస్ వెలమ అసోసియేషన్ ) సహాయ సహకారంతో విద్యార్థి దత్తత కార్యక్రమం ద్వారా సహాయాన్ని అందించారు.

## దివాకర్ రావు నీలగిరి



ఉపాధ్యక్షులు

జగిత్యాల జిల్లా, కోరుట్ల మండలం, పైడిమడుగు వాస్తవ్యులు. ప్రస్తుతం హైదరాబాద్ లో నివాసం ఉంటున్నారు. బద్రుకా కాలేజీలో గ్రాడ్యువేషన్ పూర్తి చేశారు. 2013- 2018 వరకు ఐవాకి ఈసీ సభ్యుడిగా సేవలు అందించారు. శ్రీశైలం సబ్ కమిటీ కన్వీనర్ గా బ్రహ్మనాయుడు బ్లాక్, VIP కాటేజీలు శంకుస్థాపన దగ్గరినుంచి పూర్తి వినియోగంలోకి తెచ్చే వరకు నిర్విరామ కృషి చేశారు.

## శ్రీలత గోనే



ఉపాధ్యక్షులు

M.sc వృక్షశాస్త్రం, సైకాలజీ, MA ఇంగ్లీష్, MSW & B.Ed లాంటి ఉన్నత విద్యలు అభ్యసించారు. వృత్తిరీత్యా ఖమ్మంలోని బీసీ స్టడీ సర్కిల్ కి డైరెక్టర్ గా పని చేస్తున్నారు. గతంలో 10 సంవత్సరాలు ఖమ్మంలోని పేరుగాంచిన పాఠశాల, ఇంటర్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా పని చేశారు. గతంలో ఐవా మహిళా సబ్ కమిటీ మెంబర్‌గా, ఐవా హైదరాబాద్ గర్ల్స్ హాస్టల్ కన్వీనర్ గా పని చేశారు. ఖమ్మం జిల్లా పద్మ నాయక వెలమ అసోసియేషన్ ఈసీ మెంబర్ గా వెలమ సమాజానికి సేవలు అందించారు.

## పూస్కూరు శ్రీకాంత్ రావు



ప్రధాన కార్యదర్శి

కరీంనగర్ జిల్లా, ధర్మారం మండలం, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో స్వర్గీయ పూస్కూరు దామోదర్ రావు- ఆనందమ్మ దంపతులకు అయిదవ సంతానంగా 1968 లో జన్మించిన శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు ఉన్నత విద్యావంతులు. కరీంనగర్‌లో ఇంటర్మీడియెట్, మహారాష్ట్రలో బి.టెక్ పూర్తి చేశారు. హైదరాబాద్‌లో బిజినెస్ మెనేజ్‌మెంట్‌లో పిజి డిప్లొమా చేశారు. సాఫ్ట్‌వేర్ రంగంలో నిష్ణాతులైన వీరు టెక్నిక్స్ ఇంటిగ్రేషన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను నడుపుతున్నారు. నాటి రాష్ట్ర వెలమ సంఘంలో కార్యవర్గ సభ్యునిగా సేవలందించిన వీరు 2013-15లో కార్యనిర్వాహక కార్యదర్శిగా, గత కమిటీలో ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు.

### హరీష్ రావు చెప్యాల



కోశాధికారి

వీరు పెద్దపల్లి జిల్లా, రామగుండం మండలం, మేడిపల్లి గ్రామానికి చెందిన శ్రీ పురుషోత్తం రావు, శ్రీమతి భాగ్యలక్ష్మి గార్ల కుమారుడు. ఎంబిఏ పూర్తి చేసి.. ప్రస్తుతం సురభి హోటల్స్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. 2013-15, 2015-18 ఐవా ఎన్నికలలో ఈసీ సభ్యుడిగా అత్యధిక మెజారిటీ తో రెండు సార్లు గెలుపొందారు. 2013 నుండి 2018 వరకు విద్యాదాన నిధి కన్వీనర్‌గా పని చేశారు. వీరి సతీమణి శ్రీమతి స్రవంతి . ఈ దంపతులకు ఇక కుమారుడు హృదయ్ ఉన్నారు.

### దామోదర్ రావు వడ్డేపల్లి



ఆర్గనైజింగ్ సెక్రటరీ

స్వర్గీయ రామారావు, కమలమ్మ గార్ల కుమారుడు వీరు. వీరి సతీమణి శ్రీమతి వనిత. వీరికి ఇద్దరు కుమార్తెలు శ్రీకరి, శార్వరిలున్నారు. సాయి మారుతి కన్‌స్ట్రక్షన్స్ మెనేజింగ్ పార్ట్‌నర్‌గా చేసి 32 ఏళ్లుగా నిర్మాణ రంగంలో ఉన్నారు. ప్రస్తుతం డివైన్ హోమ్స్ మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. బౌరంపేటలోని వి.ఎన్.ఆర్ ఓల్డ్ ఏజ్ హోమ్‌కి సబ్ కమిటీ సభ్యుడిగా సేవాకార్యక్రమాల్లో ఉన్నారు. ఐవా మాజీ అధ్యక్షులు స్వర్గీయ వడ్డేపల్లి నర్సింగ రావు గారి సోదరుడు.

### వెంకటేశ్వర్ రావు నడిపెల్లి



ఆర్గనైజింగ్ సెక్రటరీ

పాత్‌ఫైండర్ విద్యాసంస్థల సెక్రెటరీ, కరెస్పాండెంట్ గా ఉన్నారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 320F కి ఈ సంవత్సరం మొదటి వైస్ చైర్మన్ గా ఉన్నారు. TRSMA వరంగల్ జిల్లా అధ్యక్షుడు. ప్రస్తుత ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం ఈసీ మెంబర్ గా ఉన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డులు అందుకున్నారు, ప్రభుత్వ ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేశారు. లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1997 నుండి పాత్‌ఫైండర్ ఎంట్రన్స్ కాలేజీ ద్వారా చాలా మంది విద్యార్థులు స్టేట్ ర్యాంకులు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలు, పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు, SI, గ్రూప్-2 ఉద్యోగాలు పొందారు.

### కోట్ల వీణ



ఆర్గనైజింగ్ సెక్రటరీ

వీరు శ్రీ వేనేపల్లి సుదర్శన్ రావు, శ్రీమతి వనజగార్ల కుమార్తె. నాగర్ కర్నూల్ జిల్లా, తిప్పారెడ్డి పల్లికి చెందిన శ్రీ కోట్ల సుదర్శన్ రావు గారి సతీమణి. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు యోశిత్ రాయ్, వర్శిత్ రాయ్‌లున్నారు. వీరు ఐవా మహిళా కమిటీ మెంబర్‌గా, కార్యవర్గ (ఇసి) సభ్యురాలుగా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే ఐవా మ్యారేజ్ అసిస్టెన్స్ సెల్ కన్వీనర్ గా సేవలందించారు.

### బల్మూరి జగన్మోహన్ రావు



కార్యవర్గ సభ్యులు

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ గ్రామంలో 1965 జూన్ 1న శ్రీ బల్మూరు ఆగమరావు, విమలాదేవి దంపతులకు జన్మించిన వీరు హైదరాబాద్ నగరంలో భవన నిర్మాణ రంగంలో స్థిరపడ్డారు. వీరి విద్యాభ్యాసమంతా కరీంనగర్‌లోనే పూర్తి చేశారు. ఒక పక్క బిల్డర్‌గా స్థిరపడినప్పటికీ మరోపక్క సంఘ కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ జెవిఆర్ బాలుర వసతి గృహ సబ్ కమిటీలో సభ్యునిగా 2018 -22 కాలపరిమితికి ఐవా ఇసి మెంబర్‌గా తన సేవలందించారు.

### కేశవరావు మణికొండ



కార్యవర్గ సభ్యులు

వీరు మెదక్ జిల్లాలోని మంగల్‌పర్తి గ్రామానికి చెందిన శ్రీమతి & శ్రీ శ్రీనివాస్ రావు, విజయలక్ష్మి గార్ల కుమారుడు. వీరు ప్రస్తుతం హైదరాబాద్‌లోని అల్వాల్‌లో స్థిరపడి, కన్‌స్ట్రక్షన్ బిజినెస్‌లో రాణిస్తున్నారు. వీరి సతీమణి శ్రీమతి పద్మజ. ఈ దంపతులకు ఒక కుమారుడు క్రితిమన్, ఒక కుమార్తె అక్షితలున్నారు. శ్రీ కేశవ రావు గారు గతంలో అఖిల భారత వెలమ సంఘం ఇసి మెంబర్‌గా సేవలందించారు.



కార్యవర్గ సభ్యులు

### సంజీవ రావు చిట్నేని

రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామ వాస్తవ్యులైన స్వర్గీయ సుధాకర్ రావు, శ్రీమతి రమాదేవి దంపతుల కుమారుడు. వీరి నాన్నగారు రైసుమిల్లు వ్యాపారంలో పేరుగాంచారు. శ్రీ సంజీవరావు కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ సప్లైతో పాటు, సిరిసిల్లలో ఇండియన్ ఆయిల్ డీలర్‌గా, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్‌గా ఉన్నారు. వీరి సతీమణి శ్రీమతి దీప్తితో పాటు ఇద్దరు కుమార్తెలు అనునిత, ధృవిక లున్నారు. ఆరు సంవత్సరాలుగా సిరిసిల్ల వెలమ సంఘం కార్యవర్గంలో మెంబర్‌గా సేవలందించారు.

### భాస్కర్ రావు గొట్టిముక్కుల

ఓయూ ద్వారా గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.కేబుల్, బ్రాడ్ బ్యాండ్ సేవల్లో 25 సంవత్సరాల అనుభవం. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లా కేబుల్ ఆపరేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు గౌరవ అధ్యక్ష పదవిలో ఉన్నారు. శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ సొసైటీకి అధ్యక్షుడు. అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్. ఎన్నో సేవ కార్యక్రమాల్లో ఉన్నారు.



కార్యవర్గ సభ్యులు



కార్యవర్గ సభ్యులు

### నరేందర్ రావు కోట్ల

నాగర్ కర్నూల్ జిల్లా, వంగూరు మండలంలోని కోనేటిపురం గ్రామ వాస్తవ్యులైన శ్రీమతి& శ్రీ తిరుపతమ్మ, చలపతి రావుల కుమారుడు. వృత్తిపరంగా వ్యాపారంలో స్థిరపడిన వీరు గత 20 సంవత్సరాలుగా సామాజిక, రాజకీయ రంగాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షునిగా, జెడ్పిటిసి అభ్యర్థిగా వివిధ హెూదాలలో సేవలందించారు. ప్రస్తుతం వీరు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. వీరికి సతీమణి శ్రీమతి గీత, కుమార్తె అక్షరలున్నారు.

### రాజేందర్ రావు అల్లాడి

వీరు జగిత్యాల జిల్లాలోని శకల్ల గ్రామానికి చెందిన శ్రీమతి & శ్రీ అల్లాడి అమ్మాయి, ప్రభాకర్ రావుల కుమారుడు. వీరి సతీమణి శ్రీమతి స్వాతి. ఈ దంపతులకు ఒక సంతానం రియాన్ష్ రావు ఉన్నారు. ప్రస్తుతం శ్రీ రాజేందర్ రావు హైదరాబాద్‌లో వ్యాపారరంగంలో స్థిరపడ్డారు. ఐవా 2018-22 విద్యా దాననిధి సబ్ కమిటీలో మెంబర్‌గా సేవలందించారు.



కార్యవర్గ సభ్యులు



కార్యవర్గ సభ్యులు

### రామ్ మోహన్ రావు చెన్నమనేని

వీరు కరీంనగర్ జిల్లా, రామడుగు మండలంలోని వెదిర గ్రామానికి చెందిన శ్రీమతి & శ్రీ చెన్నమనేని ఇందిరా, కిషన్ రావు దంపతులకు జన్మించారు. వీరు లెటరైట్ గనుల వ్యాపారంలో స్థిరపడ్డారు. వీరికి సతీమణి శ్రీమతి అమిత, కుమారుడు రితిన్‌లున్నారు. వీరు గత కార్యవర్గంలో ఇసి మెంబర్‌గా ఉండడమే కాకుండా శ్రీశైలం సబ్ కమిటీ ద్వారా హితోధిక సేవలందించారు.

### రవీందర్ రావు పాలసాని

ఓయూ ద్వారా పెర్సనల్ మేనేజ్మెంట్ లో పోస్ట్ గ్రాడ్యువేషన్ పూర్తి చేశారు. ఆగ్రో కెమికల్ ఇండస్ట్రీ పసుర గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రమోటర్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తించారు.ప్రస్తుతం M/S జాస్మిన్ బయో ల్యాబ్స్ Pvt ltd కి డైరెక్టర్ గా పని చేస్తున్నారు.



కార్యవర్గ సభ్యులు



కార్యవర్గ సభ్యులు

### సందీప్ కుమార్ దాదన్నగారి

నిజామాబాద్ జెడ్‌పి ఛైర్మెన్ శ్రీ దాదన్నగారి విఠల్ రావు, శ్రీమతి అనసూయ దంపతుల పుత్రుడు. వీరి సతీమణి శ్రీమతి గౌతమి రావుతో పాటు కుమార్తె సహస్ర రావు, కుమారుడు సుహాస్ రావులున్నారు. ఐ.జి.ఎన్.ఏ.యూ ద్వారా ఎంసిఏ పూర్తి చేసి ఆహార మరియు నిర్మాణ రంగ వ్యాపారవేత్తగా ఉన్నారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ మెంబర్‌గా 2 సంవత్సరాలు సేవలందించి యువ ఆటగాళ్ళను ప్రోత్సహించారు.

### శ్రీనివాస్ రావు గోనే



కార్యవర్గ సభ్యులు

మంచిర్యాల జిల్లా వాస్తవ్యులు శ్రీమతి & శ్రీ గోనే రమాదేవి, సుర్యారావుల కుమారుడు వీరు. వీరికి సతీమణి శ్రీమతి రూపతో పాటు ఇద్దరు సంతానం అనేక్ రావు, మితిరావులు కలరు. భవన నిర్మాణ రంగంలో పుష్ప అమృత కన్‌స్ట్రక్షన్స్ ద్వారా 20 సంవత్సరాలు అనుభవం కలదు, 8 ఏళ్ళుగా దుబాయ్ లో పెన్నార్ ఎలెక్ట్రో మెకానికల్ వర్క్స్ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం బాలాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్నారు.

### మాధవరావు కోదాటి



కార్యవర్గ సభ్యులు

బ్యాంకు ఉద్యోగిగా పదవి విరమణ పొందారు.నల్గొండ మరియు సూర్యాపేట జిల్లాలో అనేక అసోసియేషన్ కార్యక్రమాలలో పాల్గొని సేవలందించారు మరియు AIVA సభ్యత్వాన్ని నమోదు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారు. వెలమ చౌల్ట్రీ శ్రీశైలంలో సబ్‌కమిటీ సభ్యునిగా పనిచేశారు

### బల్మూరి ఆనంద్ రావు



కార్యవర్గ సభ్యులు

కరీంనగర్ జిల్లా, చేగుర్తి గ్రామంలో శ్రీ బల్మూరి కొండల్ రావు, శ్రీమతి సావిత్రి దంపతులకు 1970 జులై 1న జన్మించిన శ్రీ బల్మూరి ఆనంద్ రావు 2018 - 22 కార్యవర్గంలో ఇసి మెంబర్‌గా సేవ చేశారు. కరీంనగర్ వెలమ సంక్షేమ మండలిలో రెండుసార్లు కార్యవర్గ సభ్యునిగా బాధ్యతలు నిర్వర్తించారు. నగునూర్ ఎస్.ఆర్.ఎస్.పి డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మెన్‌గా 6 సంవత్సరాలు రైతాంగ సేవలో తరించారు. 2013 నుండి 18 వరకు చేగుర్తి గ్రామ సర్పంచ్‌గా వీరు సేవలందించారు.

### గన్నమనేని కృష్ణ ప్రవీణ్ రావు



కార్యవర్గ సభ్యులు

రాజన్న సిరిసిల్లా జిల్లా, ముస్తాబాద్ మండలం, గూడెం గ్రామంలో 1971 ఆగష్టు 12న స్వర్గీయ గన్నమనేని కమలాకర్ రావు, శ్రీమతి సువర్ణ దంపతులకు జన్మించారు. వీరి సతీమణి శ్రీమతి వనజ. వీరికి ఒక కుమార్తె అనన్య ఉన్నారు. ఎంబిఏ పట్టా పుచ్చుకున్న శ్రీ కృష్ణ ప్రవీణ్ రావు కొంతకాలం ప్రైవేట్ కంపెనీలో పని చేశారు. తర్వాత తానే స్వతహాగా కంపెనీని స్థాపించారు. సిరిసిల్ల పద్మనాయక వెలమ సంఘంలో రెండు సార్లు ఇసి మెంబర్‌గా సేవలందించారు. గత ఐవా కార్యవర్గంలో ఇసి మెంబర్‌గా ఉన్నారు.

### ఉజ్జిని కిషన్ రావు



కార్యవర్గ సభ్యులు

నల్గొండ జిల్లా, తిర్మలాపూర్ మండలం చింతపల్లి గ్రామానికి చెందిన ఉజ్జిని కిషన్ రావు తన గ్రాడ్యుయేషన్ తర్వాత సివిల్ కాంట్రాక్టర్‌గా చేస్తున్నారు. అంతేకాకుండా "నీలగిరి ఫౌండేషన్" అన్న పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థ (ఎన్.జి.ఓ) ను నడిపిస్తున్నారు. వీరి భార్య శ్రీమతి సరిత. వీరికి ఒక కుమారుడు అభిరామ్ ఉన్నారు.

### యెత్తపు మధుసూదన్ రావు



కార్యవర్గ సభ్యులు

నల్గొండ జిల్లా, చండూరు మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ హనుమంత రావు, స్వర్గీయ ఇందిరమ్మ గార్ల కుమారుడు. వీరికి భార్య శ్రీమతి స్వాతితో పాటు, కుమార్తె శ్రీనిధి ఉన్నారు. శ్రీ యత్తపు మధుసూదన్ రావు సిటీ కాలేజీలో చదివి డిగ్రీ పట్టా తీసుకున్నారు. ఆ తర్వాత నిర్మాణ సంస్థలో భాగస్వామిగా చేరి 25 సంవత్సరాల అనుభవాన్ని గడించడమే కాకుండా విజయవంతంగా బిల్డర్‌గా స్థిరపడ్డారు.



కార్యవర్గ సభ్యులు

**గోమతి బొంత**

సుజాత కాలేజి నాంపల్లిలో Msc బయోటెక్నాలజీ పూర్తి చేశారు. ఒక గృహిణిగా...
తన భాధ్యతలు నిర్వర్తిస్తూనే, శ్రీ సరస్వతి శిశుమందిర్ పూర్వ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సేవలు అందిస్తున్నారు. బాల సంస్కార కేంద్రాల ద్వారా శిశు సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత రంగాలలో విస్తృతంగా పని చేస్తున్నారు.

**షర్మిల పడకంటి**

వీరు ఐవా మ్యారేజ్ బ్యూరో ద్వారా వెలమ సమాజానికి అనేక సేవలందించిన నిర్మల్ వాస్తవ్యులు స్వర్గీయ జోగినిపల్లి సుధాకర్ రావు గారి కుమార్తె. వీరి భర్త శ్రీ పడకంటి భూషన్ రావు. ఈ దంపతుల కుమారుడు రాఘవ. వీరంతా హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. శ్రీమతి షర్మిలగారు ఐవా మహిళా సబ్ కమిటీ చైర్ పర్సన్‌గా సేవలందించారు.



కార్యవర్గ సభ్యులు



కార్యవర్గ సభ్యులు

**ఉదయశ్రీ చింతల**

వీరు కోదాడ మాజీ శాసన సభ్యులు శ్రీ వేనేపల్లి చందర్ రావు, శ్రీమతి నిర్మల కుమార్తె. ఉదయ శ్రీ గారి భర్త చింతల సురేందర్ రావు కాంట్రాక్టర్ స్థిరపడ్డారు. ఈ దంపతులకు ఒక కుమారుడు చింతల రమేష్ చంద్ర, కోడలు హారిక రావు, కుమార్తె డా॥ కోమండ్ల అనుహ్య, అల్లుడు శివరామ రావు లున్నారు. శ్రీమతి ఉదయశ్రీ గారు గృహిణిగా తన బాధ్యతలు నిర్వహిస్తూ ఖమ్మం జిల్లా వెలమ సంఘం మహిళా కమిటీ వైస్ ప్రెసిడెంట్‌గా సేవలందించారు.

# తెలంగాణ హైకోర్టుకు తొలి మహిళా జడ్జిగా శ్రీదేవి



జగిత్యాల జిల్లా, ధర్మపురి మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి & శ్రీ జువ్వాడి భారతి, సూర్యా రావు దంపతులకు 1972లో జన్మించిన జువ్వాడి శ్రీదేవి తన డిగ్రీ పూర్తైన తర్వాత నిర్మల్ జిల్లా, మామడ మండలం, దిమ్మదుర్తికి చెందిన శ్రీ కూచాడి శ్రీహరి రావుతో వివాహం జరిగింది. శ్రీ శ్రీహరిరావు వృత్తిరీత్యా న్యాయవాది మరియు స్థానిక టిఆర్ఎస్ నాయకులుగా గుర్తింపు పొందారు.

అయితే శ్రీదేవి వివాహానంతరం తన భర్తను స్ఫూర్తిగా తీసుకొని న్యాయవాద వృత్తి పై ఆసక్తి కనబరిచి గృహిణిగా ఉంటూనే ఎల్ఎల్‌బి చదివి పట్టా పొందగలిగింది. శ్రీహరి రావుగారి సహకారంతో 1997 లో న్యాయవాద వృత్తి చేపట్టి అంచెలంచెలుగా ఎదిగి నిర్మల్ అదనపు సెషన్స్ కోర్టులో 2004 నుండి 2008 వరకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా చేశారు. ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్రంలో హైకోర్టు న్యాయవాదిగా ఉండగా తెలంగాణ ఏర్పడిన తర్వాత అంటే 2014 నుండి 2017 దాకా రాష్ట్ర హైకోర్టులో ప్రభుత్వ ప్లీడర్‌గా బాధ్యతలు నిర్వహించారు.

ఆ తర్వాత 2018 జనవరి నుండి హైకోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కొనసాగుతుండగా,దాదాపు రెండు దశాబ్దాల న్యాయవాద వృత్తిలోనున్న శ్రీదేవి గారిని ఈ మధ్య సుప్రీంకోర్టు కొలిజియం తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో తెలంగాణకు చెందిన మహిళకు ఇలాంటి అవకాశం దక్కడం ఇదే ప్రథమం. గృహిణిగా తన ప్రస్థానం మొదలుపెట్టి ఒక మంచి న్యాయవాది అనిపించుకొని ఈ స్థాయికి రావడం మనకు గర్వకారణంగా నిలవడం నిజంగా హర్షించదగిన విషయమని చెప్పవచ్చు.

# శ్రీ శుభకృత్ నామ సంవత్సర ఉగాది ఉత్సవాలు

అనుశృతంగా వస్తున్న ఆచారానికి అనుగుణంగా అఖిల భారత వెలమ సంఘం తెలుగు నూతన సంవత్సర వేడుకలు సంఘ ప్రాంగణములో కూడా వేడుకగా జరుపుకున్నది. నాటి కలయికలో మన సంఘ సభ్యులందరూ కలిసి ఆనందంగా, ఉత్సాహంగా, సందడిగా ఉగాది పండుగ జరుపుకున్నారు. నాటి సమావేశంలో పండితులచే పంచాంగ శ్రవణం చేసి రాశుల ఫలితాలను వినిపించారు. ఆ తర్వాత షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని అతిథులందరికి అందించారు. ఆహ్వానంపై వచ్చిన మన వారందరూ ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనవాయితీ ప్రకారం ఈ సంవత్సరము కూడా ఎంపిక చేసిన మన పెద్దలు కొందరిని సన్మానించి, అఖిల భారత వెలమ సంఘం తరఫున సంఘ నాయకులు జ్ఞాపికలను అందించారు.



## సన్మాన గ్రహీతల వివరాలు :











# ఉగాది పురస్కారాలు

ఏప్రిల్ 2వ తారీఖు శనివారం రోజున అఖిల భారత వెలమ సంఘం కార్యాలయ ప్రాంగణంలో పంచాంగ శ్రవణము మరియు పెద్దలను సన్మానించడం జరిగింది.

ఆలిండియా వెలమ అసోసియేషన్ మొదటగా పెద్దలు శ్రీ మొలుగు శ్రీనివాస్ రావు గారిని సన్మానించారు. వీరు రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్. వీరు రిటైర్డ్ అయిన తర్వాత టెంపుల్ అల్వాల్ లో స్థిరపడ్డారు. బంధుమిత్రులు కూడా సన్మానించారు.

శ్రీ బుద్ధినేని గోపాల్ రావు, రిటైర్డ్ ఏజీయం, ఎస్బీఐ గారి దంపతులను సన్మానించారు. వీరిని వారి బంధువులు కూడా సన్మానించారు.

శ్రీ కటికనేని మదన్‌మోహన్ రావు, రిటైర్డ్ రెవిన్యూ డివిజినల్ అధికారిని సన్మానించారు. వీరు మహబూబ్‌నగర్ వాస్తవ్యులు. వీరు రిటైరయిన తర్వాత హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. వీరిని వారి సోదరి, సోదరులు, బంధువులు, స్నేహితులు సన్మానించారు.

మరో సన్మానిత గ్రహీత శ్రీ రాంచందర్ రావు గారు రిటైర్డ్ మండల విద్యాధికారిని సన్మానించారు. వీరు రిటైర్డ్ అయిన తర్వాత శేరిలింగంపల్లిలో స్థిరపడ్డారు. వీరిని వారి బంధువులు, మిత్రులు సన్మానించారు.

శ్రీ రంగినేని పాపల్ రావు, రిటైర్డ్ జిల్లా విద్యాధికారి మరియు కొల్లాపూర్ వెలమ సంఘ అధ్యక్షులు. వీరిని కూడా వారి బంధువులతో పాటు స్నేహితులు సన్మానించారు.

చివరగా శ్రీ దొంతినేని అంజల్ రావు గారు, రిటైర్డ్ మేనేజర్ ఆంధ్రాబ్యాంకు (ప్రస్తుతము యూనియన్ బ్యాంక్) గారిని బంధుమిత్రులు సన్మానించారు. ఈ శుభకృత్ నామ సంవత్సర సందర్భంగా ఆరుగురు పెద్దలను అధ్యక్షులు శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు కమిటీ సభ్యులతో కలిసి వేదపండితుల సమక్షంలో శాలువా కప్పి మెమొంటోతో సత్కరించారు.

సన్మానం తర్వాత సన్మాన గ్రహీతలు వారి జీవితాను భవాలను వివరించారు. అతిథులు షడ్రుచుల ఉగాది పచ్చడి తోపాటు భక్ష్యాలు అందించారు.

ఈనాటి ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీకాంత్‌రావు పూస్కూరు, తన్నీరు బాపురావు ట్రెజరర్, శ్రీ కిరణ్ కుమార్ మెట్‌పల్లి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీ సీతా రామారావు రామడుగు శ్రీ అశోక్ కుమార్ రావు జువ్వాడి, శ్రీ చలపతి రావు సురభి, శ్రీ రవీందర్ రావు సురభి, శ్రీమతి జ్యోతి పానుగోటి పాల్గొన్నారు. వీరికి ఆఫీస్ సిబ్బంది సహకరించారు.



## జీవన గమనంలో ...

# పిల్లల ఎదుగుదలపై పెద్దల బాధ్యత



రేమద్దుల దివాకర్ రావు
ఫోన్: 9391372407

సాధారణంగా ప్రతి కుటుంబంలోని తల్లిదండ్రులు తమ పిల్లలు బాగా చదవాలి, మంచి ఉన్నతమైన పదవుల్లో లేదా ఉద్యోగంలో చేరాలి, మంచి సంపదలో ఉండాలి. మంచి సంబంధాలు దొరకాలి, వాళ్ళపెళ్లిళ్లు గ్రాండ్‌గా చేయాలి, అనుకుంటూ వాటి గురించే కలలుకంటూ అందుకు తగ్గశ్రద్ధ కనబరుస్తూ ఉండడం జరుగుతుంటుంది. ఇవి మాత్రమేనా? మరో ఆలోచన అవసరం లేదా?...అంటే?ఉంది...ఉండి తీరాలి.

సహజంగా చిన్నపిల్లలను చూడగానే ముద్దొస్తారు. ఆ లేత మనసులకు ఆనందం తప్ప ఆందోళనలకు చోటుండదు. బాల్యంలో పిల్లలు సత్యానికి నిదర్శనంగా నిలుస్తారు. చూసింది చూసినట్టుగా, అంటే తప్పును తప్పుగా ఒప్పును ఒప్పుగా మాత్రమే చూస్తారు. అటువంటి చిన్నారులను చిన్ననాటి నుండే మంచి అలవాట్లతో సరైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులది. దానికి ప్రధానమైనది సంస్కారము, వినయ విధేయతలు. ఈ లక్షణాలతో గౌరవ మర్యాదలు అలవడుతాయి. ఇంటికి వచ్చిన వారిని చేతులు జోడించి నమస్కరిస్తూ పలకరించాలని చెప్పాలి. అది అలవాటుగా మారాలి. ఎదుటివారి ప్రేమను ఎలా పొందాలో చెప్పి అందులో వాళ్ళు అనుభవించే ఆనందాన్ని ప్రోత్సహించాలి. అంతేగాని కొత్తవారిని చూపిస్తూ హాయ్ చెప్పు బాయ్ చెప్పు అని ఆనందపడటం తప్పని గ్రహించాలి. గుడ్ మ్యానరిజమ్స్‌కు సంబంధించి అమ్మ తాను టి.వి. చూడ్డానికి వెచ్చించే సమయంలో కొంత పిల్లల సంస్కార హితోపదేశానికి ఉపయోగించాలి. నాన్న తన స్మార్ట్‌ఫోన్‌పై చూపిస్తున్న శ్రద్ధలో సగం సమయం పిల్లల జీవిత పాఠాల కొరకు కేటాయిస్తే ఆ పిల్లలు తప్పకుండా మంచి మార్గంలో, అభివృద్ధి పథంలో నడవగలరన్నది అక్షర సత్యం.

క్రమశిక్షణ విషయానికొస్తే 'మొక్కై వంగనిది మానై వంగునా' అన్న దానిని దృష్టిలో ఉంచుకొని ఒక్కోసారి కొంచెం గట్టిగానే మందలించక తప్పదు. అప్పుడు ఆ చిరు మనసు కొంత బాధకు గురై అలగడం లాంటివి జరిగినప్పుడు సారీ అని బ్రతిమిలాడినట్టు నటించాలి. 'చెప్పింది వినడం లేదు... లేదా నీవలా చేసి ఉండాల్సింది కాదు.. కాబట్టి ఇలా అనక తప్పలేదు' అని సున్నితంగా నచ్చ చెప్పినట్టయితే తిరిగి అలా చెప్పించుకోరు. పిల్లల సైకాలజీ అలాంటిది. జరిగింది అర్థం చేసుకొని అది చేయకూడదన్నట్టు, ఒక వేళ చేసినా సారీసారీ అని వెంటపడి తప్పును గ్రహించగలరు. ఇందులో భాగంగా పరిసరాల పరిశుభ్రతతోపాటు ప్రకృతి దాని ప్రాధాన్యత గురించి చెప్పాలి. చిన్న చిన్న పనులతోపాటు ఇంటి ఆవరణలో మొక్కలకు నీళ్లు పోయించడం లాంటివి అలవాటు చేయాలి. అందువలన ఓపిక వస్తుంది. కోపతాపాలు తెలియకుండా పెంచాలి. మంచి చెడుల గురించి వివరిస్తూ నీతి కథలు బోధిస్తుండాలి.

కుటుంబం - సంబంధాలు... ఉమ్మడి కుటుంబాల్లో వున్నప్పుడు తరచుగా కలవడం వలన వరసలతో పిలవడం జరిగేది, బంధుత్వం తెలిసేది. ఇప్పుడు చాలా కుటుంబాల్లో బందుత్వాల గురించి తెలియనే తెలియదు. ఎందుకంటే తల్లిదండ్రులు ప్రత్యేకించి తమ పిల్లలకు కనీసం తోడబుట్టిన వారి గురించి కూడా చెప్పలేకపోతున్నారు. కొంతకాలం తర్వాత రక్త సంబంధీకులను కూడా గుర్తించలేకపోవచ్చు. తాతయ్య-నానమ్మ, తాతయ్య-అమ్మమ్మ, పెదనాన్న- పెద్దమ్మ, చిన్నాన్న-చిన్నమ్మ, మామయ్య-అత్తమ్మలు, వాళ్ల పిల్లలు పరిచయాలు లేకుండా గడుపుచున్నారు. కాబట్టి అప్పుడప్పుడు దగ్గరివాళ్ల గురించి చెబుతుండాలి. మాట్లాడిస్తుండాలి. లేదంటే రానురాను తర్వాత తరాలకు పూర్వీకుల సంబంధాలు, దగ్గరి బంధువులు తెలియకపోగా, అసలు బంధుత్వం అంటే ఏమిటి? అని అడిగే రోజు రావచ్చు అనిపిస్తుంది.

ఒకవైపు లవ్ మ్యారేజెస్, ఇంటర్ క్యాస్ట్ మ్యారేజెస్ చోటు చేసుకొని పాత బంధుత్వాల్ని దూరం చేస్తుంటే మరోవైపు పేరెంట్స్ నిర్లక్ష్యం వల్ల సొంత వంశీకులు ఎవరు? ఎక్కడుంటారన్నది తెలియకుండా పోతున్నది. భవిష్యత్తులో మీ పిల్లల్ని ఎవరైనా ఇలాంటి ప్రశ్నలు వేస్తే... నాకేం తెలియదు మా పేరెంట్స్ చెప్పలేదని వాపోయినప్పుడు, అది విన్నవారి ద్వారా మీకు తెలిసినప్పుడు తలదించుకోవాల్సి వస్తుంది జాగ్రత్త.

*“సర్వేజనాః సుఖినోభవంతు”* •



## అఖిల భారత వెలమ సంఘం ఆధ్వర్యంలో...

# 'దసరా' శమీపూజ వేడుక

విజయానికి ప్రతీకగా భావించే పండగ దసరా. చిన్నా పెద్దా అందరం కుటుంబ సమేతంగా ఘనంగా నిర్వ హించే ఈ పండగను 'ఐవా' ఆధ్వర్యం లో హిమాయత్‌నగర్‌లోని సంఘ ప్రధాన కార్యాలయములో అక్టోబర్ 5న ఘనంగా నిర్వహించుకోవడం జరి గింది. ఈ సందర్భముగా పండితులు చంద్రశేఖర శర్మ గారి ఆధ్వర్యంలో శమీ పూజను నిర్వహించి అందరికి శుభం కలుగునట్లు ఆశీర్వదించడం జరిగింది. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నీల గిరి దివాకర్ రావు గారు పూజను నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమ ములో ప్రధానకార్యదర్శి శ్రీ పూస్కూరు శ్రీకాంత్ రావు గారు, కోశాధికారి శ్రీ చెప్యాల హరీష్‌రావు గారు, కార్యనిర్వ హక కార్యదర్శి శ్రీ వడ్డేపల్లి దామోదర్ రావు గారు మరియు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు శ్రీ గోనె శ్రీనివాసరావు, శ్రీ గొట్టిముక్కల భాస్కర్ రావు, శ్రీ బల్మూరి జగన్‌మోహన్ రావు, శ్రీ మణి కొండ కేశవ రావు, శ్రీ చెన్నాడి రామ్మో హన్‌రావు, శ్రీ గన్నమనేని కృష్ణ ప్రవీణ్, శ్రీమతి పడకంటి శర్మిల మరియు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ సంకినేని జగన్ మోహన్ రావు, మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ చీటి కోటేశ్వర్‌రావు గారు మరియు గౌరవ సభ్యులు శ్రీ తక్కల్లపల్లి గోపాల్ రావు, శ్రీ పడకంటి భూషన్ రావు,శ్రీ సరిదెన విజయ్, శ్రీ వంగపల్లి రవీందర్ రావు, శ్రీ యాదగిరి ప్రతాప్ రావు,శ్రీ జువ్వాడి సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా సంఘ అధ్యక్షులు శ్రీ కృష్ణమనేని పాపారావు గారు దసరా సంబరాలను ఘనంగా నిర్వహించిన వారిని అభిం నందించి, వెలమ బంధువులకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.





'ఐవా' ఆధ్వర్యంలో...

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

అక్టోబర్ 1, 2022 శనివారము రోజున హిమాయత్‌నగర్‌లోని 'ఐవా' ప్రధాన కార్యాలయములో తెలంగాణ వైభవాన్ని చాటే బతుకమ్మ పండుగను ఐవా మహిళా కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటే విధంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. 150 మందికి పైగా వెలమ మహిళామణులు పాల్గొనడం జరిగింది.

మన ఐవా అధ్యక్షుల వారి సతీమణి శ్రీమతి ప్రియాంక గారు, మహిళా ఉపాధ్యక్షులు శ్రీమతి గోన శ్రీలత గారు, అర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమతి కోట్ల వీణ గారు,ఈసీ మెంబర్లు శ్రీమతి బొంత గోమతి, శ్రీమతి పడకంటి శర్మిల, శ్రీమతి చింపత్తి ఉదయశ్రీ, పూర్వ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీమతి పుల్లూరు పద్మగారు బతుకమ్మ సంబరాలలో పాల్గొని మహిళామణుల్లో ఉత్తేజాన్ని నింపారు. ఆడిపాడి అందరినీ అలరించారు. అధ్యక్షులు శ్రీ కృష్ణమనేని పాపారావు గారు బతుకమ్మ శుభాకాంక్షల సందేశాన్ని పంపారు.

అందరిని ఆకర్షించిన ఉత్తమంగా అలంకరించిన బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతుల ప్రదానం చేశారు. శ్రీమతి గన్నమనేని వనజ గారి బతుకమ్మకు ప్రథమ బహుమతి, శ్రీమతి సాగి భవాని గారి బతుకమ్మకు ద్వితీయ బహుమతి, శ్రీమతి కృష్ణమనేని వైష్ణవి గారి బతుకమ్మకు తృతీయ బహుతిని బహుకరించడం జరిగింది.

సాయంత్రం సాంప్రదాయకమైన పిండి వంటలతో భోజనాలు మరియు రాత్రి రుచికరమైన వంటకాలతో భోజనాలు వడ్డించారు.

ఇంకా ఈ కార్యక్రమములో సంఘ ఉపాధ్యక్షులు శ్రీ నీలగిరి దివాకర్ రావు గారు, శ్రీ తాండ్ర శ్రీనివాస్ రావు గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ వడ్డేపల్లి దామోదర్ రావు గారు, కార్యవర్గ సభ్యులు శ్రీ చెన్నమనేని రాంమోహన్ రావు, శ్రీ పొల్సాని రవీందర్ రావు, శ్రీ గన్నమనేని కృష్ణప్రవీణ్ రావు, శ్రీ అల్లాడి రాజేందర్, శ్రీ బల్మూరి జగన్ మోహన్ రావు, శ్రీ మణికొండ కేశవ రావు, శ్రీ ఉజ్జిని కిషన్ రావు, శ్రీ కోట్ల నరేందర్ రావు, శ్రీ గోన శ్రీనివాస్ రావు, శ్రీ దాదన్నగారి సందీప్, శ్రీ గొట్టిముక్కల భాస్కర్ రావు, శ్రీ యెత్తపు మధుసూధన్ రావు గార్లు సకుటుంబ సపరివార సమేతంగా ఈ వేడుకలలో పాల్గొన్నారు.

# కీ॥శే॥ పొట్లపల్లి రాంమోహన్ రావు గారు

1961 సంవత్సరం లో జులై ఒకటవ తారీఖు రోజున పోట్లపల్లి వారి ఇంట్లో నరసింహ రావు శాంతమ్మ దంపతులకు రెండవ సంతానం గా జన్మించారు నాగర్ కర్నూలు జిల్లా పెద్ద ముద్దునూరు గ్రామంలో ముద్దుచ్చే ఆ బిడ్డడే మన పొట్లపల్లి రాంమోహన్ రావు గారు కుటుంబ సభ్యులు అల్లారుముద్దుగా పెంచినందున బాల్యం, విద్యాభ్యాసం అంతా ఆడుతూ పాడుతూ గడిచిపోయింది రాంమోహన్ రావు గారికి ముగ్గురు సోదరులు, ఒక సోదరి చిన్నప్పటి నుంచి నాయకత్వలక్షణాలు ఉనికి పుచ్చుకుని ఇంటర్ మొదటి సంవత్సరంలోనే కళాశాల యూనియన్ లో పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చవి చూశారు ఐనప్పటికీ పట్టువదలని విక్రమార్కునివలె ఇంటర్ రెండవ సంవత్సరం 1978-79 లో MVS జూనియర్ కళాశాల మహబూబ్నగర్ లో అడ్మిషన్ తీసుకుని కళాశాల ఎన్నికలలో ఏకంగా ప్రెసిడెంట్ పదవికి పోటీచేసి భారీ మెజారిటీతోగెలిచి విద్యార్థుల హృదయాన్ని చూరగొన్నారు.

1982 నుండి వ్యాపారంలోకి అడుగిడిగారు మొదట చిన్న చిన్న కాంటాక్ట్ లు చేస్తూ, తర్వాత ఫౌల్ట్రీ రంగంలో నిలదొక్కుకొని విజయం సాధించారు ఆతర్వాత హైదరాబాద్ వెళ్లి అక్కడ వివిధ రంగాల్లో పనిచేసి ఉన్న అనుభవంతో రియల్ ఎస్టేట్ ను వృత్తి గా ఎన్నుకున్నారు 1995 లో అపార్ట్మెంట్ కొరకు "నివాస్ కన్స్ట్రక్షన్స్" అనే సంస్థను నెలకొల్పి తన వ్యాపారాన్ని అంచెలంచెలుగా అభివృద్ధిపరుస్తూ దాదాపు 100 కు పైగా ప్రాజెక్టులు పూర్తిచేసి తనుకూడా ఒక సక్సెస్ ఫుల్ బిల్డర్ గా నిలద్రొక్కుకున్నారు

**సంఘసేవలో రాంమోహన్ రావు :** సామాజిక కార్యక్రమాలను ఇష్టపడే రాంమోహన్ రావు ఒకానొక సందర్భంలో తనుకూడా అలాంటి వాటిలో పాలుపంచు కోవాలనుకున్నారు. మొదటినుండి అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ దగ్గరయ్యే అలువాటున్న తనకు సమాజ సేవపై ఆసక్తి పెరిగింది. ఆసమయంలో తన సమీప బంధువైన మాధవరం రంగారావు గారు ఆల్ ఇండియా వెలమసంఘం (నాటి ఆంధ్రప్రదేశ్ వెలమ సంఘం) లో ప్రముఖ పాత్రులుగా ఉండగా వారి సలహామేరకు 1994 లో సంఘ సభ్యత్వంపొంది లైఫ్ మెంబర్ గా 1068 నెంబర్ పొందడం జరిగింది అటు పిమ్మట మూడు సార్లు కార్యవర్గ సభ్యులు గా ఎన్నిక కాబడి బాధ్యతలు నిర్వహించారు ఆతర్వాత 2013, 2015 రెండు



పర్యాయాలు లో జరిగిన ఎన్నికల లో ప్రధాన కార్యదర్శి గా పోటీలో నిలిచి గెలుపొందారు ఆ భాధ్యత లు చేపట్టిననాటి నుండి రాంమోహన్ రావు గారి సేవానిరతి ఎలా ఉంటుందో అంచలచెలుగా అందరికీ తెలియవచ్చింది

**వారి హయంలో జరిగిన అభివృద్ధి పనులు :**

వడ్డేపల్లి నర్సింగ్ రావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ

- శ్రీశైలంలో పల్నాటి బ్రహ్మనాయుడు బ్లాక్
- ఎపి వెలమ అసోసియేషన్ ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ గా పేరు మార్పు
- జె.వి.యన్.ఆర్.వసతి గృహం
- వి.ఎన్. ఆర్ సీనియర్ సిటీజెన్స్ హోమ్ లో అదనపు గదుల ప్రాంభోత్సవం
- కమర్షియల్ కాంప్లెక్స్ ఆదాయం పెంపు
- వరంగల్ లోని సంఘం ఆస్థి పరిష్కారం
- టి. ఆర్. ఆర్. వెలమ సాంస్కృతిక కేంద్ర నిర్మాణం
- శ్రీ శైలం లో మల్లమ్మ బ్లాక్
- వి.వి.ఐ.పి. షూట్స్

- వి.ఎన్.ఆర్. హోమ్ లో అదనపు గదుల ప్రారంభోత్సవము
- భాసరలో వోని ధర్మయ్య వెలమ చౌల్ట్రీ మరియు వేములవాడ లో పాలేపు ఆండాలమ్మ రాజేశ్వరరావు వెలమ చౌల్ట్రీ.

అలాగే మహబూబ్ నగర్, నాగర్ కర్నూలు, నల్గొండ, దేవరకొండ, అచ్చంపేట మరియు కోల్లాపూర్ వెలమ సంఘాలతో వారికి ఎంతో అనుబంధముంది. రాంమోహన్ రావు గారి ఉమ్మడి కుటుంబం రాంమోహన్ రావు గారి అన్న శ్రీ రాజగోపాల్ రావు ఇద్దరు తమ్ముళ్లు, వెంకటేశ్వర్ రావు, శ్రీనివాసరావు మరియు చెల్లెలు సుజాత వీరి చిన్నాన చిన్నమ్మలు, శ్రీమతి వేనమ్మ, శ్రీ శేషగిరిరావు. వీరి కూతుళ్లు అరుణ, లక్ష్మి, సునీత, సుమతీ మరియు కుమారుడు సుదర్శన్ రావు. ఈ విధంగా పదహారుగురితో కల్సి ఇప్పటికి ఆంటే దాదాపు డెబ్బయ్ ఏళ్లకు పైగా ఉమ్మడి కుటుంబం గా కొనసాగించడంలో రాంమోహన్ రావు గారి కృషి ఎనలేనిది.

వ్యక్తిగత కుటుంబం శ్రీ రాంమోహన్ రావు శ్రీమతి సునీత దంపతులకు ఇరువురు కుమారులు అనుదీప్, అభినవ్ వీరిరువురికి ఉన్నత చదువుల తర్వాత వివాహం జరుపబడింది పెద్దకుమారుడు అనుదీప్ విద్యానగర్ కు చెందిన ప్రముఖ న్యాయవాది కీ.శే. శ్రీ కటికనేని మహిపతి రావు గారి మనుమరాలైన (శ్రీమతి సంధ్య శ్రీ బృహస్పతి ల పెద్ద కూతురు) అపూర్వ ను అర్ధాంగి గా స్వీకరించారు వీరికి ఒక కుమారుడు చి.రుద్ర వీరు ప్రస్తుతం ఉద్యోగరీత్యా అమెరికాలో స్థిరపడ్డారు రెండవ కుమారుడు అభినవ్ అల్వాల్ నివాసులైన శ్రీమతి భోంగు రేణుక శ్రీ వెంకటేస్వేర్ రావు గార్ల పుత్రిక శ్రావణి ని సతీమణి గా పొందారు వీరికి ఒక కుమారుడు చి.అగస్త్యఅర్జున్, వీరి కుటుంబం హైదరాబాద్ లోనే ఉంటున్నారు. ఇన్ని విధాల ప్రగతిని సాధించిన రాంమోహన్ రావు గారు ఆనారోగ్య కారణాలతో గత ఆగస్టు 9 న మధ్యాహ్నం 1.30 ని॥లకు తుదిశ్వాస విడిచారు.

**సంతాపసభ :**

ఈ సందర్భంగా ఆగస్టు 19 నాడు జరుపబడిన సంతాప సభలో బంధుమిత్రులతోపాటు వివిద ప్రాంతాల వెలమ సంఘ ప్రముఖులు AIVA పెద్దలు పాల్గొని వారి సేవలు కొనియాడుతూ నివాళులర్పించారు

## తెలంగాణ హైకోర్టు కొత్త జడ్జీగా

# జగ్గన్నగారి శ్రీనివాసరావు



1969, ఆగస్టు 31న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం లింగన్నపేటలో జన్మించారు. ఈయన తండ్రి పేరు మాణిక్యరావు. తల్లిపేరు లక్ష్మీబాయి. పాఠశాల విద్య లింగన్నపేటలో.. గంభీరావు పేటలోని ప్రభుత్వ కాలేజీ నుంచి ఇంటర్మీడియెట్, హైదరాబాద్ నారాయణగూడలోని భవన్స్ న్యూసైన్స్ కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశారు. ఉస్మానియా వర్సిటీ నుంచి బీఏ, ఎల్ఎల్బీ పూర్తి చేశారు. 1999, ఏప్రిల్ 29న అడ్వొకేట్గా ఎన్రోల్ చేసుకున్నారు. తొలుత జి.కృష్ణమూర్తి వద్ద జూనియర్గా పనిచేశారు. రిట్ సర్వీస్, నాన్ సర్వీస్ మ్యాటర్స్, సివిల్, క్రిమినల్ మ్యాటర్స్కు సంబంధించి లోయర్ కోర్టులు, హైకోర్టులు, 2006 నుంచి స్వతంత్రంగా ప్రాక్టీస్ ప్రారంభించారు. 2015 నుంచి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ స్టాండింగ్ కౌన్సిల్గా పనిచేస్తున్నారు. ఈయన వాదించి గెలిచిన 60కి పైగా తీర్పులు లా జనరల్కు రిపోర్టు అయ్యాయి. మంగళవారం హైకోర్టు ఫస్ట్ హాల్లో ఉదయం10 గంటలకు జగన్నగారి శ్రీనివాసరావుతో అదనపు జడ్జీగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రమాణస్వీకారం చేయించారు.

# రాజ్యసభకు దామన్న



దీవకొండ దామోదర్‌రావు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం... నిత్య కృషీవలత్వం.... రెండూ కలగలిసిన నిండు మూర్తిత్వం... మానవతా విలువల చైతన్య స్ఫూర్తి.. సామాజిక బాధ్యత తన చెరగని కీర్తి.. జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరులో జన్మించిన దీవకొండ దామోదర్ రావు అంచెలంచెలుగా ఎదిగారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో జరిగిన తెలంగాణ తొలి దశ, మలి దశ ఉద్యమాల్లో పాల్గొన్నారు. 2001లో ప్రారంభమైన టీఆర్ఎస్ పార్టీలో వివిధ హోదాల్లో బాధ్యతలు సమర్థవంతంగా చేపట్టారు. దామోదర్ రావును 2022 మే 18న టీఆర్ఎస్ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఖరారు చేసింది. రాజ్యసభ సభ్యుడిగా ఆరు సంవత్సరాల పాటు ఆయన కొనసాగనున్నారు.

### దీవకొండ దామోదర్ రావు జీవన ప్రస్థానం...

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూరుకు చెందిన దీవకొండ దామోదర్ రావు తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో తొలినాళ్ల నుంచి నేటి ముఖ్యమంత్రి, నాటి ఉద్యమనాయకుడు కేసీఆర్ వెంట నడిచిన వ్యక్తుల్లో ఒకరు. 2001 నుంచి టీఆర్ఎస్ పార్టీలో పలు హోదాల్లో పనిచేశారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, ప్రధాన కార్యదర్శిగా, పార్టీ సెక్రటరీ–ఫైనాన్స్‌గా వ్యవహరించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర మలిదశ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన టీన్యూస్, నమస్తే తెలంగాణ పత్రికల స్థాపనలో ఆయనది ప్రధాన భూమిక. తెలంగాణకు సొంత మీడియా సంస్థలు ఉండాలని నాటి ఉద్యమ నేత కేసీఆర్‌కు వచ్చిన ఆలోచనలకు అనుగుణంగా రెండు మీడియా సంస్థలను నెలకొల్పడంలో దామోదర్ రావు తన సహకారం అందించారు. తెలంగాణ బ్రాడ్‌కాస్టింగ్ (టీన్యూస్ చానల్)కు తొలి మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరించిన దామోదర్‌రావు.. ప్రస్తుతం డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున కొనసాగుతున్న సమయంలోనే తెలంగాణ పబ్లికేషన్స్‌ను ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ తలచిన వెంటనే దాని ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. తెలంగాణ పబ్లికేషన్స్ (నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే దినపత్రికలు)కు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. రెండేళ్ల పాటు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడిగా సేవలందించారు. 1958 ఏప్రిల్ 1న జన్మించిన దామోదర్‌రావుకు భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు.

### సీఎం కేసీఆర్ నమ్మకాన్ని నిలబెడతా– దామోదర్ రావు

రాజ్యసభ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు హృదయ పూర్వక ధన్యవాదాలు. సీఎం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం. సీఎం కేసీఆర్ ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రానికి మేలు చేసేలా నడుచుకుంటా. నాకు సహకరించిన మంత్రులు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ●

## మెడిసన్‌లో సూపర్ స్పెషల్ అనిపించుకోనున్న యువకిరణం

# డా॥ మరికంటి ఆదర్శ్

జాతీయ స్థాయిలో సూపర్ స్పెషాలిటీ వైద్యవిద్య కొరకు నిర్వహించే ఐఎన్ఐఎస్ఎస్ ఎంట్రెన్స్ (ఇనిస్టిట్యూట్ ఆఫ్ నేషనల్ ఇంపార్టెన్స్ ఎగ్జామినేషన్) ప్రవేశ పరీక్ష వ్రాసి అందులో 6వ ర్యాంక్ సాధించి కోర్సుకు తగ్గట్టుగా 'సూపర్' అనిపించుకొని వైద్యవిద్యలో ప్రఖ్యాతిగాంచిన వెల్లూరు క్రిష్టియన్ కళాశాలలో అత్యున్నత శాఖ అనుకుంటున్న 'మెడికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ'ని ఎన్నుకొని డాక్టర్ ఆఫ్ మెడిసన్ చేస్తున్న మరికంటి ఆదర్శ్‌కు హాట్స్ ఆఫ్ చెప్పకుండా ఉండలేము.

'కృషితో నాస్తి దుర్భిక్షం' ఇది నమ్మినవారికి, వారి సంతానానికి ఆశించిన ఫలితంతో పాటు ఆశయం కూడా నెరవేరుతుంది. నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి & శ్రీ మరికంటి ధర్మారావుగారికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె. పెద్ద కుమారుడైన రాజేశ్వర్‌రావుది కష్టించి పనిచేసే తత్వం. సరైన సాగునీటి వసతి లేని నాటి నుంచి వ్యవసాయాన్ని అధికంగా ఇష్టపడే ఈ ఉమ్మడి కుటుంబంలో అన్నదమ్ముల అనుబంధంతో కలిసి స్వతహాగా కూరగాయలు, పండ్లు పండిస్తూ హెూల్‌సేల్, రిటైల్ తాజా వ్యాపారాన్ని అభివృద్ధి పథంలో నమ్మకంగా నడిపిస్తూ వారి పిల్లల చదువులపై కూడా ప్రత్యేకమైన శ్రద్ధ కనబర్చడం గమనార్హం.

బంజారాహిల్స్ నివాసులైన శ్రీమతి మరికంటి వనజ రాజేశ్వర్‌రావులకు 1993లో ఏకైక పుత్రుడుగా జన్మించిన ఆదర్శ్ ఇంటర్ మీడియట్ వరకు హైదరాబాద్‌లోనే చదివాడు. 2011లో ఎంసెట్ వ్రాసి 495 ర్యాంక్ పొంది శెభాష్ అనిపించికొని విజయవాడలోని సిద్దార్థ మెడికల్ కళాశాలలో ఎమ్‌బిబిఎస్ చేశాడు. ఆ తర్వాత పిజి కొరకు 'నీట్' (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్) వ్రాసి అందులో 58వ ర్యాంక్ తెచ్చుకొని 'వావ్' అనేట్టుగా హైదరాబాద్‌లోనే నిమ్స్‌లో జనరల్ మెడిసన్ పూర్తి చేశాడు.



తల్లిదండ్రులెవ్వరైనా తమ బిడ్డలు చదువుల్లో ఉన్నత స్థానాన్ని పొందాలనుకోవడం సహజం. అయితే అందుకు తగ్గ విద్యాబుద్దులు, క్రమశిక్షణ చిన్ననాటి నుంచే అలవర్చే బాధ్యత తల్లిదండ్రులది. అది ఎప్పటికప్పుడు గుర్తు చేసుకుంటూ అమలు పర్చినట్టయితే ఇలాంటి పుత్రరత్నాలు పెరిగే కొలది మెరుస్తూనే కనిపించగలరు. ●

# ఖిలావనపర్తి గ్రామంలో శ్రీ మెటుపల్లి కిరణ్ కుమార్ గారి మరియు వారి బంధువుల విరాళంతో నిర్మించిన కళ్యాణ మంటపానికి ప్రాంభోత్సవం

పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండలంలోని ఖిలావనపర్తి గ్రామంలో శ్రీ కిరణ్ కుమార్ (అఖిల భారత వెలమ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, సురభి గ్రూప్ ఆఫ్ హెటల్స్ అధినేత) గారు స్వగ్రామం మీద మమకారంతో ఎంత ఏదిగినా, ఎక్కడున్నా పుట్టిన ఊరును మరచిపోకుండా స్వగ్రామం ఖిలావనపర్తి లోని తమ కుటుంబ ఇలవేల్పు శ్రీ లక్ష్మీనృసింహ స్వామి ఆలయం ముందు వారి తండ్రి గారు కీ.శే. శ్రీ మెటుపల్లి రామేశ్వర రావు గారి జ్ఞాపకార్థం, గ్రామస్థులకు ఉపయోగపడాలనే తలంపుతో 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కళ్యాణమంటపానికి తనవంతు విరాళంగా 18.50.000 (పద్దెనిమిది లక్షల యాబైవేలు) అందించారు నిర్మాణాని అయిన మిగతా మొత్తాన్ని కిరణ్ కుమార్ గారి కజిన్ బ్రదర్స్ సమకూర్చారు ఈ కల్యాణ మంటపాన్ని మే 12 వ తారీకు రాష్ట్ర మంత్రి శ్రీ కొప్పుల ఈశ్వర్ గారు, ఐవా అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తానిపర్తి భానుప్రసాద్ రావు గారు ప్రారంభించారు

ఈ కళ్యాణ మంటప ప్రారంభ కార్యక్రమంలో కీ.శే. మెటుపల్లి రామేశ్వర రావు గారి సతీమణి శ్రీమతి మెటుపల్లి పద్మ గారు, శ్రీ కిరణ్ కుమార్ గారి సతీమణి శ్రీమతి మెటుపల్లి అర్పిత గారు, చెల్లెలు శ్రీమతి జక్కినపల్లి సునీత గారు, ఖిలావనపర్తి గ్రామస్థులతోపాటు చుట్టుపక్కల గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో కళ్యాణ మంటపాన్ని నిర్మించినందుకు ఖిలావనపర్తి గ్రామస్తులు శ్రీ మెటుపల్లి కిరణ్ కుమార్ గారికి, వారి కజిన్ బ్రదర్స్ అందరికి కృతజ్ఞతలు తెలుపుతూ, కీ.శే. మెటుపల్లి రామేశ్వర రావు మరణించి 33 సంవత్సరాలైన వారితో అప్పట్లో గడిపినరోజులు, వారితోఉన్న అనుబందాన్ని గ్రామంలోని కొందరు వృధ్యాప్యంలో ఉన్న కొంతమంది గ్రామస్తులు గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమం తర్వాత గ్రామస్తులుకు భోజనాలు ఏర్పాట్లు చేశారు కిరణ్ కుమార్ గారిని అందరు ఆశీర్వదించారు.

**- అశోక్ కుమార్ జువ్వాడి**







## జాతీయస్థాయి కామన్ లా అడ్మిషన్ టెస్ట్ (CLAT) 2022

# పరీక్షలో సత్తా చాటిన నిమ్మాని రిషితారావు



**జా**తీయస్థాయి కామన్ లా అడ్మిషన్ టెస్టు (CLAT) 2022 ప్రవేశ పరీక్షలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కుమారి నిమ్మాని రిషితారావు జాతీయ స్థాయిలో 615వ ర్యాంకు సాధించి ప్రతిష్ఠాత్మకమైన నల్సార్ నేషనల్ లా యూనివర్సిటి, హైదరాబాద్‌లో లా డిగ్రీలో ప్రవేశము పొందిన మన జాతి మొదటి అమ్మాయిగా జిల్లాకే ఆదర్శంగా నిలిచింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన సీనియర్ న్యాయవాద దంపతులు శ్రీమతి నిమ్మాని విజయ, నిమ్మాని శేఖర్‌రావుగార్ల ద్వితీయ కుమార్తె కుమారి రిషితారావు తేది 9.5.2003వ సం॥లో జన్మించినారు. చిన్నతనము నుండే తల్లి దండ్రుల అడుగుజాడలలో నడిచి న్యాయవృత్తిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే పట్టుదలతో ఉండేది. ఖాజీపేటలోని సెయింట్ గాబ్రియల్ హైస్కూల్‌లో 10వ తరగతి వరకు విద్యనభ్యసించి 10వ తరగతిలో 10/10 మార్కులు సాధించి, తర్వాత శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీ హైదరాబాద్‌లో చేరి ఇంటర్ విద్య పూర్తి చేసినది.

వీరి సోదరి డా॥ కుమారి నిమ్మాని అషితారావు కేఎంసీ వరంగల్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసి ప్రస్తుతం పాండిచ్చేరి మెడికల్ కళాశాలలో ఎం.ఎస్. జనరల్ సర్జరీ 2వ సంవత్సరం చదువుచున్నది. నిమ్మాని శేఖర్‌రావు శ్రీమతి విజయ దంపతులు ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ న్యాయవాదులు. గత 30 సం॥ నుండి ప్రాక్టీస్ చేస్తూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అందరికి సుపరిచితులు.

కుమారి నిమ్మాని రిషితారావు లా డిగ్రీ పూర్తిచేసి సుప్రీంకోర్టు యందు సేవలందించి మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించాలనే కృతనిశ్చయింతో ఉంది. ఈ ప్రతిష్టాకత్మమైన నల్సార్ నేషనల్ లా యూనివర్సిటీ, హైదరాబాద్ యందు లా డిగ్రీలో చేరిన సందర్భమున ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ పేరాల మదుసూధన్‌రావుగారు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందమోహన్, సెక్రటరీ గునిగంటి శ్రీనివాస్ గౌడ్, సీనియర్ న్యాయవాదులు, నగర ప్రముఖులు మరియు బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

కుమారి నిమ్మాని రిషితారావు లా విద్యలో రానించి, న్యాయవ్యవస్థలో ఉన్నత స్థానానికి ఎదిగి మన సమాజానికి సేవ చేయాలని కోరుకుందాం.

–టి. భీమ్‌రావు
వరంగల్, 9441929628

# పోటీ పరీక్షలు రాసే వెలమ హాస్టల్ విద్యార్థులకు

# "చేయూత"

ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసెస్ పరీక్షలతో పాటు గ్రూప్-1, గ్రూప్-2, ఎస్ఐ తదితర పోటీ పరీక్షలు రాసే వెలమ హాస్టల్ విద్యార్థులకు "చేయూత" పేరుతో మార్చి 6, 2022న జేవీఆర్ బాయ్స్ హాస్టల్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. హాస్టల్ సబ్ కమిటీ చైర్మన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వరరావు, కో-ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వరరావు, కన్వీనర్ శ్రీ సురభి చలపతిరావు, కనిష్క ఐఏఎస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీ కె. మహేందర్‌రెడ్డి, ఫ్యాకల్టీ శ్రీ వి. ధనంజయ రెడ్డి, సైకాలజిస్ట్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ శ్రీ డి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఐఏఎస్, ఐపిఎస్ వంటి పోటీ పరీక్షలలో గొప్ప విజయాలు సాధించాలంటే తమ తమ సామర్థ్యాలకు తగ్గట్లుగా లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని తగిన మార్గదర్శకత్వాన్ని నిపుణుల నుంచి పొందాలని, అంకిత భావంతో కష్టపడి చదవాలని డాక్టర్ దేశినేని వెంకటేశ్వరరావు సూచించారు.

లక్ష్యమనేది నిర్దిష్టంగా ఉండాలని, తాము ఏమి కాదలచుకున్నది సరిగ్గా నిర్ణయించుకొని, కష్టించి పని చేసినపుడే విజయాలు సాధించగలరని, సమయాన్ని వృధా చేసే అలవాట్ల నుంచి దూరంగా ఉండాలని, నేటి అలవాట్లే రేపటి జీవితాన్ని నిర్ణయిస్తాయనే విషయాన్నీ పదే, పదే మనసులో గుర్తుకు చేసుకోవాలని, పుస్తకాలు చదవటంతో సరిపెట్టకుండా పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లక్ష్యాన్ని సాధించగలనని ఆత్మ విశ్వాసంతో ఉండాలని, మానసికంగా తమను తాము బలంగా తయారు చేసుకోవాలని, అవసరమయితే సైకాలజిస్ట్‌లను కలిసి పర్సనాలిటీ డెవలప్‌మెంట్‌పై ప్రత్యేక సూచనలు, సలహాలు తీసుకొని ప్రిపేర్ అవుతే మంచి ఫలితాలు ఉంటాయని సైకాలజిస్ట్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ శ్రీ డి. శ్రీనివాస్ విద్యార్థులకు గుర్తు చేశారు.

సివిల్స్, గ్రూప్స్ వంటి పరీక్షలు టాప్ ర్యాంకర్ల కోసమే అనే భావన ఉండరాదని,ఇ అకడమిక్ పరీక్షలలో సాధారణ విద్యార్థులుగా ఉన్న వారు కూడా సివిల్స్, గ్రూప్స్‌లో మంచి ర్యాంకులు సాధించవచ్చని, కావాల్సిందల్లా ప్రణాళికాబద్ధంగా చదవటమేనని కనిష్క ఐఏఎస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీ మహేందర్‌రెడ్డి అన్నారు. తమ చుట్టూ ఉండే సమాజంలో ఏమి జరుగుతుందనేది ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని, ఆయా విషయాల్లో అప్ డేటెడ్‌గా ఉండాలని, న్యూస్ పేపర్స్ చదివేటపుడు ఎడిటోరియల్ పేజీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, రేడియోలో "స్పాట్ లైట్" ప్రోగ్రాంను అలాగే టీవీలో "బిబిసి" వంటి వార్తా చానళ్లను క్రమం తప్పకుండా ఫాలో కావాలని సూచించారు. సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలు రాయాలనే ఆలోచన ఉన్న విద్యార్థులు 6 నుంచి 12వ తరగతి వరకు ఉండే "ఎన్‌సి ఈఆర్‌టీ" సోషల్ మరియు సైన్స్ పుస్తకాలను బాగా చదవాలని, రోజూ ఒక పేజీ రైటింగ్ ప్రాక్టీస్ కూడా చేయాలని సూచించారు. ముఖ్యమైన విషయాలపై చర్చించు కోవాలని, నిపుణులైన అధ్యాపకుల నుంచి సలహాలు తీసుకొని ప్రిపేర్ అయితే తక్కువ సమయంలోనే చాలా మంచి ఫలితాలు వస్తాయని ఉదాహరణలతో సహా వివరించారు.

కనిష్క ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఫ్యాకల్టీ శ్రీ వి. ధనంజయ రెడ్డి మాట్లాడుతూ జీవితమే ఒక పరీక్ష అని, రకరకాల అడ్డంకులు, ఆటంకాలు సహజమని, వాటిని సమర్థవంతంగా ఎదుర్కొంటు ముందుకు సాగాలని సూచించారు. ఓ వైపు శారీరక ఆరోగ్యం, మరో వైపు మానసిక ఆరోగ్యం గురించి శ్రద్ధ తీసుకుంటూ సామాజికంగా ఉన్నత స్థానానికి ఎదగాలనే దృఢ సంకల్పంతో ముందుకు సాగిన వారే ఐఏఎస్, ఐపిఎస్ వంటి పోటీ పరీక్షలలో గొప్ప విజయాలు సాధించగలరని అన్నారు. పోటీ ప్రపంచంలో ఎవరు మెరుగ్గా ఉంటే వారే విజయాలు సాధిస్తారని, అందుకే తమను తాము మరింతగా

మెరుగు పరచుకోవటానికి ప్రతీ రోజు ఒక అవకాశంగా చూడాలని అన్నారు. సివిల్ సర్వీసెస్ పరీక్షలతో పాటు గ్రూప్-1, గ్రూప్-2 వంటి పరీక్షలకు ప్రిపేర్ అయ్యే క్రమంలో పొందే నాలెడ్జ్ అనేది జీవితంలో పలు సందర్భాలలో ఎంతో ఉపయోగపడుతుందని, అందుచే జ్ఞాన సముపార్జనపై బాగా దృష్టి పెట్టాలని సూచించారు.

కో-ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ వెలమ కమ్యూనిటీ విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షలలో మంచి విజయాలు సాధించాలనే ఉద్దేశంతో నిపుణులైన వ్యక్తులను ప్రత్యేకంగా పిలిపించి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని సివిల్స్, గ్రూప్స్ తదితర పోటీ పరీక్షలలో గొప్ప విజయాలు సాధించి, అటు సంస్థకు, ఇటు కమ్యూనిటీకీ మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకు రావాలని కోరారు. అందుకు ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ తరపున విద్యార్థులకు అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల గురించి వీలయినంత మంది విద్యార్థుల దృష్టికి తీసుకు రావాలని తద్వారా ఎక్కువ మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.

కన్వీనర్ శ్రీ సురభి చలపతిరావు గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలు, ఆకాంక్షలకు తగ్గట్లుగా క్రమ శిక్షణతో, కష్టపడి చదివి ఐఏఎస్, ఐపిఎస్ వంటి పోటీ పరీక్షలలో విజయం సాధించటం ద్వారా ఎంతో మదికి స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. విద్యార్థులు సమర్థవంతంగా చదువుకోవటానికి అవసరమైన అన్ని వసతులను ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ తరపున హాస్టల్‌లో కల్పించామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థి జీవితాన్ని ఎంత సమర్థవంతంగా ఉపయోగించుకుంటే భవిష్యత్తులో అంత ఆనందంగా జీవిస్తూ, సమాజానికి సేవ చేయవచ్చని విద్యార్థులకు గుర్తు చేశారు.

హాస్టల్ విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి పోటీ పరీక్షలలో విజయం సాధించటానికి అవసరమైన "చేయూత" అందిస్తున్నందుకు సాయి కృష్ణ తదితర విద్యార్థులు ఆల్ ఇండియా వెలమ అసోసియేషన్ కార్యవర్గానికి మరియు జేవిఆర్ బాయ్స్ హాస్టల్ సబ్ కమిటీకి ధన్యవాదాలు తెలియజేశారు.

చివరగా కనిష్క ఐఏఎస్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీ కె. మహేందర్‌రెడ్డి, ఫ్యాకల్టీ శ్రీ వి. ధనంజయరెడ్డి, సైకాలజిస్ట్ మరియు పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ట్రైనర్ శ్రీ డి. శ్రీనివాస్‌గారిని జేవిఆర్ బాయ్స్ హాస్టల్ సబ్ కమిటీ చైర్మన్ డాక్టర్ దేశినేని వెంకటేశ్వరరావు, కో-ఆర్డినేటర్ శ్రీ నీలగిరి వెంకటేశ్వరరావు, కన్వీనర్ శ్రీ సురభి చలపతిరావు గారు మరియు విద్యార్థులు శాలువా మరియు మెమెంటోతో సత్కరించారు. ●

## వెలమ సంఘం మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



పంచాంగ శ్రవణం కార్యక్రమాన్ని వెలమ సంఘం మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో సంఘ భవనం అప్పన్నపల్లి నందు తేది: 2.4.2022 నాడు నిర్వహించు కోవడం జరిగింది. ఇందులో అధ్యక్షులు పి. సతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు సి. నిరంజన్ రావు, వై.వి. రావు, మాధురి, జి. వెంకటేశ్వర్ రావు, టివి రావు, పెద్దలు రఘుపతిరావు, అచ్యుత రావు, వెంకటేశ్వర్ రావు మరియు వెలమ బంధువులు పాల్గొనడం జరిగింది. ●

# పద్మనాయక వెలమ సంక్షేమ సమితి సిద్దిపేట వారు నిర్మించిన బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించిన మంత్రి తన్నీరు హరీష్‌రావు



పద్మనాయక వెలమ సంక్షేమ సమితి సిద్దిపేట వారు నూతనంగా నిర్మించిన బ్యాంకెట్‌హాల్‌ని ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు గౌ. శ్రీ తన్నీరు హరీష్‌రావుగారు.

పద్మనాయక వెలమ సంక్షేమ సమితి సిద్దిపేట వారు గతంలో సిద్దిపేట పట్టణంలో నిర్మించిన కళ్యాణ మండపం, ఈ ప్రాంత వెలమ బంధువులకే కాకుండా సిద్దిపేట ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటూ అందరి మన్నన్నలు పొందుతున్నది. ఈ క్రమంలో మారుతున్న అవసరాలకు అనుగుణంగా ఒక ఏసీ బ్యాంకెట్ హాల్ యొక్క ఆవశ్యకతను గుర్తించి వెలమలందరూ గర్వించదగ్గ ఉద్యమాల గడ్డ సిద్దిపేట ప్రాంత ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ॥ శ్రీ కల్వకుంట చంద్రశేఖర్‌రావుగారి తల్లిదండ్రులు కీ.శే. శ్రీమతి & శ్రీ కల్వకుంట్ల వెంకటమ్మ రాఘవరావు గార్ల జ్ఞాపకార్థం, ఆధునిక వసతులతో, ఒక సుందరమైన ఏసీ బ్యాంకెట్ హాల్‌ను నిర్మించుకోవడం జరిగింది. ఈ సందర్భముగా నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక మరియు వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు శ్రీ తన్నీరు హరీష్‌రావు విచ్చేసి బ్యాంకెట్ హాల్‌ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ వెలమల ఔన్నత్యాన్ని కొనియాడారు. ఈ ప్రాంత

వెలమలందరు సంఘటితంగా ఒక వద్దకు చేరి వారి సంక్షేమానికి కృషి చేస్తున్నందుకు అభినందించారు. వెలమలకే కాక ప్రజలందరికి బ్యాంకెట్ హాల్‌ను, కళ్యాణ మండపాన్ని అందుబాటులో ఉంచుతున్నందుకు అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలా ఐకమత్యంగా ఉంటూ వెలమల సంక్షేమ కొరకే కాకుండా సమాజంలోని పేద బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేయాల్సిందిగా సూచించారు.



బ్యాంకెట్ హాల్ నిర్మాణానికి కృషి చేసిన పొనుగోటి బాలకిషన్‌రావు, పొనుగోటి శ్రీనివాస్‌రావు, వెన్నమనేని బాపురావు తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమములో సిద్దిపేట పార్లమెంట్ సభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్‌రెడ్డిగారు, సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ రోజా రాధకిషన్ శర్మగారు, మున్సిపల్ చైర్మన్ శ్రీ కడెవరు రాజనర్సుగారు తదితరులు పాల్గొన్నారు.


ఈ కార్యక్రమానికి సంఘ అధ్యక్షులు శ్రీ పొనుగోటి బాలకిషన్‌రావుగారు సభకు అధ్యక్షత వహించారు. సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ చింతపల్లి గోపాల్‌రావుగారు విచ్చేసిన అతిథులకు, సహకరించిన దాతలకు కృషి చేసిన వెలమ బంధువలందరికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ●

# పద్మనాయక వెలమ సంక్షేమ సమితి, సిద్దిపేట

(రి.నెం.873/2004)

## తేది:04.04.2022 రోజున ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం

| | | | |
|---|---|---|---|
| అధ్యక్షులు | : | శ్రీ పొనుగోటి శ్రీనివాస రావు | 9866191480 |
| ఉపాధ్యక్షులు | : | శ్రీ వెన్నమనేని సంతోష్ రావు | 9014036666 |
| | | శ్రీ జీడిపల్లి కమలాకర్ రావు | 9704712480 |
| ప్రధాన కార్యదర్శి | : | శ్రీ జనగామ సంపత్ రావు | 9704441398 |
| కార్యనిర్వహక కార్యదర్శులు | : | శ్రీ చిటి గోపాల్ రావు | 9848019739 |
| | | శ్రీమతి ఎర్రవెల్లి జ్యోతి | 8074047256 |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ జనగామ కిషన్ రావు | 9248028495 |
| | | శ్రీ పేరాల నర్సింగ రావు | 9440003946 |
| కోశాధికారి | : | శ్రీ చంద్రయ్యగారి రామారావు | 8970699311 |
| ఎక్స్ అఫిషియో సభ్యులు | : | శ్రీ పొనుగోటి బాలకిషన్ రావు | 9989567244 |
| | | శ్రీ వెన్నమనేని బాపురావు | 9441368232 |
| కమిటి మెంబర్లు | : | శ్రీమతి తన్నీరు మంజుల | 9177216116 |
| | | శ్రీ సురభి ప్రకాశ్ రావు | 9989584567 |
| | | శ్రీ మాధవనేని రాఘవేందర్ రావు | 9440238324 |
| | | శ్రీమతి చిటి కవిత | 9490186806 |
| | | శ్రీ చిటి శ్రీనివాస రావు | 9542279555 |
| | | శ్రీ దొంతినేని శ్రీనివాస రావు | 9440477959 |
| | | శ్రీ మాధవనేని బాపు రావు | 9866864794 |
| | | శ్రీమతి బైరినేని ప్రేమల | 9849490154 |
| | | శ్రీ యం.రవీందర్ రావు | 9440555206 |
| | | శ్రీ జీడిపల్లి రాజు (రాజేశ్వర్ రావు) | 9440396294 |



చి॥ శివకృష్ణ - చి॥ ల॥ సౌ॥ సాహితి లను ఆశీర్వదిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, బోయినపల్లి వినోద్‌కుమార్, కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

# కళ్యాణ మహోత్సవం

## బల్మూరి మరియు గోనె వారి



వధూవరులతో పీచర కుటుంబ సభ్యులు

## చి॥ శివకృష్ణ -
## చి॥ల॥సౌ॥ సాహితి

కళ్యాణ మహోత్సవం

24-04-2022

(ఆదివారం)



వధూవరులతో

వరుడు తల్లిదండ్రులు : గోనె లక్ష్మి - సూర్యప్రకాష్‌రావు, తమ్ముడు హరిక్రిష్ణ

వధువు తల్లిదండ్రులు : బల్మూరి సునీత - జగన్మోహన్‌రావు, తమ్ముడు సాయి నితీష్



వధూవరులతో వధువు మేనమామ అత్తమ్మ

పీచర రాంమోహన్‌రావు - కరుణశ్రీ

మాధవరం (అంతయ్యగారి) శైలజ రామారావుల

పుత్రిక చి॥ల॥సౌ॥ డా॥ ఆకాంక్ష రావు ను

జలగం పావని వెంకట్‌రావుల

కుమారుడు చి॥ నితిన్ బార్గవా తో వివాహం







ఆశీర్వదిస్తున్న వదువు కుటుంబసభ్యులు



ఆశీర్వదిస్తున్న వరుడు కుటుంబసభ్యులు









చి॥ నితిన్ బార్గవా - చి॥ల॥సౌ॥ డా॥ ఆకాంక్షరావు లను

ఆశీర్వదిస్తున్న వదువు కుటుంబసభ్యులు



చి॥ నితిన్ బార్గవా - చి॥ల॥సౌ॥ డా॥ ఆకాంక్షరావు లను

ఆశీర్వదిస్తున్న వరుడు కుటుంబసభ్యులు



# శారీ మరియు ధోతి ఫంక్షన్



ప్రశాంత్ సాగి - భవాని గార్ల పిల్లల శారీ మరియు ధోతిల కార్యక్రమంలో పిల్లలను ఆశీర్వదిస్తున్న మంత్రి కేటీఆర్ మరియు బంధుమిత్రులు



ప్రశాంత్ సాగి - భవాని గార్ల పిల్లల శారీ మరియు ధోతిల కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు



సాగి మహాలక్ష్మి - సాయి ప్రణవేశ్వర్ లను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మరియు తల్లిదండ్రులు

## శ్రీశైలం తాండ్ర పాపారాయ వెలమ చౌల్ట్రీకి రూ. 5 లక్షలు వితరణ చేసిన

# పొనుగోటి శ్రీ రంగారావు

నల్గొండ జిల్లా, కనగల్ మండలం, హైదలాపూర్ గ్రామ వాస్తవ్యులు శ్రీ పొనుగోటి నారాయణరావు, రాధమ్మ దంపతులు కుమారుడైన శ్రీ పొనుగోటి శ్రీ రంగారావు శ్రీశైలంలోని తాండ్రపాపారాయ వెలమ చౌల్ట్రీ కొరకై రూ. 5 లక్షలు విరాళంగా ఇచ్చి వితరణశీలిగా నిలిచారు. వ్యవసాయ కుటుంబంలో పెరిగిన వీరు 1999లో హైదరాబాద్ వచ్చి వ్యాపార రంగంలో అనుభవాన్ని సంపాదించి కూకట్‌పల్లిలోని వివేకానందనగర్ కాలనీలో స్థిరపడివున్నారు. వీరి కుటుంబ విషయానికొస్తే సతీమణి లక్ష్మి, ఏకైక పుత్రిక హరిత. ఇంజనీరింగ్ పూర్తి చేసిన హరిత వివాహము మెదక్ జిల్లాకు చెందిన పులిగిల్ల భాస్కర్ రావుతో జరిగింది. వీరు ఇరువురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో ఉన్నారు. వీరి కుమార్తె కీర్తిసహస్ర, కుమారుడు కార్తీ ప్రణవ్‌లతో సింగపూర్‌లో ఉంటున్నారు. ●



# హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఈసీ మెంబర్‌గా బాపురావు

హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ (ఈసీ)గా నమస్తే తెలంగాణ హైదరాబాద్ జిల్లా డిప్యూటీ ఇంఛార్జిగా పనిచేస్తున్న వర్ధెల్లి బాపురావు నియమితులయ్యారు. ఈ ఏడాది మార్చి 13న హోరాహోరీగా జరిగిన హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో 342 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. రెండేళ్ల పాటు ప్రెస్‌క్లబ్ ఈసీ మెంబర్‌గా కొనసాగనున్నారు. జయశంకర్-భూపాల్‌పల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన వర్ధెల్లి బాపురావు హైదరాబాద్‌లో ఉంటున్నారు. రెండు దశబ్ధాలుగా జర్నలిస్టుగా రాణిస్తున్నారు. ఆంధ్రజ్యోతి, సూర్య, నమస్తే తెలంగాణ దినపత్రికలో వివిధ హోదాలలో పనిచేశారు. తెలంగాణ ఉద్యమ పత్రిక నమస్తే తెలంగాణ దినపత్రిక ప్రారంభ సమయంలో హైదరాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌గా చేరారు. జర్నలిస్టుగా రాణిస్తూనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రస్తుతం ఉమ్మడి హైదరాబాద్-రంగారెడ్డి జిల్లాలకు డిప్యూటీ సిటీ ఇంఛార్జిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయా యాజమాన్యాల నుంచి ఉత్తమ జర్నలిస్టుగా ప్రశంసలు పొందారు. ప్రెస్‌క్లబ్ ఎన్నికల్లో గెలుపొందాక పలు జర్నలిస్టు సంఘాల నేతలు బాపురావును ఘనంగా సన్మానించారు. వెలమ సామాజిక వర్గంలో జర్నలిస్టులుగా కొనసాగుతున్న అతికొద్ది మందిలో బాపురావు తనకంటూ ప్రత్యేకతను చాటుకుని పలువురి నుంచి ప్రశంసలు అందుకున్నారు.





# ఇంటర్‌లో స్టేట్ మూడో ర్యాంకు సాధించిన అన్నం వర్షిని

శ్రీ అన్నం వర్షిని తండ్రి వెంకట్రావు (కీర్తి శేషులు)గారి (బోర్నపల్లి హుజూరామాబాద్ మండల్ కరీంనగర్ జిల్లా, తెలంగాణ వాస్తవ్యులు) కుమార్తె ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో స్టేట్ మూడో ర్యాంకు (990/1000) సాధించి వెలమ బిడ్డ మన యొక్క పేరు ప్రఖ్యాతలు నిలబెట్టినందుకు మీకు మీ కుటుంబానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము. ఇలాంటివి మరెన్నో ఉన్నత శిఖరాలను సాధించి మీరు మన జాతికి తోడ్పాటు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం.

# చింతపల్లి ఉదయశ్రీకి
## నీట్ పి.జి. ప్రవేశ పరీక్షలో 183 ర్యాంకు

సిద్ధిపేట జిల్లాకు చెందిన శ్రీ చింతపల్లి గోపాల్‌రావు శ్రీమతి మంజుల దంపుతల కుమార్తె కుమారి ఉదయశ్రీ ఈ ఏడాది జాతీయ స్థాయి నీట్ పి.జి. ప్రవేశ పరీక్షలో 595 మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంకు 3198 పొందింది. రాష్ట్ర స్థాయిలో 183వ ర్యాంకు సాధించి గాంధీ వైద్య కళాశాలలో ఎం.ఎస్, ఓబీజీ గైనకాలజిస్టుగా ప్రవేశము పొందింది. చిన్ననాటి నుండి చదువులో ముందుండి అధ్యాపకుల మన్నలను అందుకుంది. పదవ తరగతి వరకు సిద్ధిపేటలోని వికాస్ హైస్కూలో చదివి, ఇంటర్మీడియట్ శ్రీచైతన్య జూనియర్ కాలేజీలో పూర్తి చేసి మొదటి ప్రయత్నములోనే ఎంసెట్‌ల 549 ర్యాంకు సాధించి ఇదే గాంధీ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించి పూర్తి చేసినది. తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, తండ్రి వ్యాపారములో స్థిరపడ్డారు. తండ్రి గోపాల్‌రావు సిద్దపేట పద్మనాయక వెలమ సంక్షేమ సమితిలో ప్రధాన కార్యదర్శిగా సేవలందించు చున్నారు. వీరి స్వస్థలము రాజన్న సిరిసిల్లా జిల్లా తంగళ్ళపల్లి మండలము నేరెళ్ళ గ్రామమును చెందినవారు. ●



## లయన్స్ క్లబ్ ప్రసిడెంట్‌గా తక్కళ్లపల్లి ప్రభాకర్‌రావు

తక్కళ్లపల్లి ప్రభాకర్‌రావు గారు నక్రకల్ లయన్స్ క్లబ్ ప్రసిడెంట్ ఏకగీవముగా ఎన్నుకోవడం జరిగింది. వీరు మంగళపల్లి గ్రామం నక్రకల్ మండలం వీరి మామ గారు బాచుపల్లి రామకిషన్‌రావు గారు స్వాతంత్ర్య సమర యోధులు. నక్రకల్ సమితి ప్రసిడెంట్‌గా పని చేసినారు. ప్రభాకర్‌రావు ధర్మపత్ని శోభారాణి వీరికి ఇద్దరు ఆమాయిలు. పొనుగోటి శిల్ప భర్త నారాయణ్‌రావు గారు బిల్డర్ నల్గొండ నివాసం. నేమార గొముల శృతి భర్త దుర్గాప్రసాద్ రావు అసిస్టెంట్ డివిషనల్ ఇంజనీర్ టీఎస్ఎస్‌పిసీయల్ హైదరాబాద్‌లో పనిచేయు చున్నారు. ప్రభాకర్ రావు 1984 నుండి 2014వరకు తెలుగుదేశము పార్టీ రాష్ట్రనాయకునిగా పని చేసినారు. తరువాత 2015 టీఆర్ఎస్‌లో చేరి పార్టీకి పనిచేస్తూ వెలమ సామాజిక వర్గానికి సేవ చేస్తూ లయన్స్ క్లబ్ ప్రసిడెంట్‌గా సమాజానికి సేవా చేస్తూ అందరి మన్నలని పొందుతున్నారు. ●



# నీట్ సూపర్ స్పెషాలిటీ పోటీ పరీక్షలో సత్తా చాటిన నల్లగొండ పద్మనాయక ముద్దు బిడ్డ

# డా. సింధూర

నల్లగొండ పద్మానాయక ముద్దుబిడ్డ డా॥ శ్రీమతి సింధూర నీట్ సూపర్ స్పెషాలిటీ యురాలజీ విభాగము పోటీ పరీక్షలో అఖిల భారత (ఆల్ ఇండియా) ర్యాంకులలో 173 ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మకమైన తిరుపతి స్విమ్స్‌లో యురాలజీలో సీటు సంపాదించి పద్మనాయక (వెలమ) కుల ప్రతిష్టను పెంచారు.

శ్రీమతి డా.సిందూర గతములో నీట్ పీజీ పోటీ పరీక్షలో అఖిల భారత ర్యాంకులలో 5390 మరియు రాష్ట్ర ర్యాంకులలో 174 ర్యాంకు సంపాదించి హైదరాబాదు గాంధీ మెడికల్ కాలేజీ నందు ఎం.ఎస్. జనరల్ సర్జరీ విభాగములో సీటు సంపాదించిన విషయము మన వెలమ బంధువులకు తెలిసిన విషయమే.

శ్రీమతి డా.సింధూర గారి తల్లి తండ్రులు శ్రీ మాడుగుల శ్రీనివాస రావు, శ్రీమతి అనురాధ గారలు నల్లగొండ వాస్తవ్యులు ,వారు ఇద్దరు కూడా వృత్తిరీత్యా ప్రభుత్వ ఉపాధ్యాయులు, వీరు ఎంతో వ్యయ ప్రయాసలకు గుర్తై తమ కుమార్తెను ఈ స్థాయికి తీసుకురావడములో వారి పాత్ర అభినందనీయము.

డా.సింధూర గారు హైదరాబాదు గాంధీ మెడికల్ కాలేజీ నందు ఎం.ఎస్. జనరల్ సర్జరీ విభాగములో చదువు కొనసాగిస్తున్న సమయములోనే మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామ వాస్తవ్యులు అయిన శ్రీ పడిదల సురేందర్ రావు, శ్రీమతి మాధవి గారల జేష్ట ముద్దుబిడ్డ డా.అభిలాష్ గారితో వివాహము జరిగినది. వారికి ప్రస్తుతము ఒక కుమార్తె.

శ్రీమతి డా.సింధూర గారు ఒక వైపు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని, వైద్య వృత్తిలో ఉన్న వారి భర్త శ్రీ డా. అభిలాష్ గారి సహకారముతో



నీట్ సూపర్ స్పెషాలిటీ యురాలజీ విభాగము పోటీ పరీక్షలో సీటు సాధించింది.

శ్రీమతి డా.సింధూర గారు భవిశ్యత్తులో తన లక్ష్యాన్ని చేరుకొని మంచి వైద్యారాలిగా గుర్తింపు తెచ్చుకొని ఆర్థికముగా వెనుకబడిన ప్రజలకు ఉచిత సేవలందిస్తూ మన పద్మానాయక (వెలమ) కుల ప్రతిష్టను పెంచాలని ఆశిద్దాము.



# వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవం

వెలమ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మూడేళ్ల కాలపరిమితితో జిల్లా కమిటీ పాలకవర్గాన్ని ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఎన్నుకోవడం జరిగింది. మే నెల రెండవ వారంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో సంఘ శ్రేయస్సు, పెద్దల సూచనలతో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం 19 మంది ఇసి సభ్యులు బరిలో నిలువగా ఏకగ్రీవంగా గెలుపొందినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు.

**ఉమ్మడి వరంగల్ జిల్లా వెలమ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం**

**గౌరవ అధ్యక్షులు:** శ్రీ పూసుకురు మోహన్ రావు గారు

1) శ్రీ పేరాల మధుసూదన్‌రావు గారు అధ్యక్షులు
2) శ్రీ గుజ్జ ప్రభాకర్‌రావు గారు ఉపాధ్యక్షులు
3) శ్రీ తక్కళ్ళపల్లి సోమేశ్వరరావు గారు ఉపాధ్యక్షులు
4) శ్రీ తక్కళ్ళపల్లి శ్యామసుందర్‌రావు గారు ఉపాధ్యక్షులు
5) శ్రీ ప్రవీణ్ కుమార్ కాకులమర్రి గారు ప్రధాన కార్యదర్శి
6) శ్రీ తక్కళ్ళపల్లి రవీందర్‌రావు గారు సంయుక్త కార్యదర్శి
7) శ్రీ సిద్దూరి స్వామిరావు గారు కోశాధికారి

**కార్యవర్గ సభ్యులు:**

1) శ్రీ అర్శనపల్లి రవీందర్‌రావు గారు
2) శ్రీ తక్కళ్ళపల్లి మనోహర్‌రావు గారు
3) శ్రీ కరిమిళ్ల గోపాల్‌రావు గారు
4) శ్రీ ఇ.అశోక్‌రావు గారు
5) శ్రీ పల్లెపాటి బాలకిషన్‌రావు గారు
6) శ్రీ దేశినేని సత్యనారాయణ రావు గారు
7) శ్రీ గండ్ర ప్రవీణ్ గారు
8) శ్రీ మర్నేని లక్ష్మణ్‌రావు గారు
9) శ్రీ నడిపల్లి వెంకటేశ్వర రావు గారు
10) శ్రీ బల్లూరి శ్రీరామారావు గారు
11) శ్రీ జలగం రంజిత్ గారు
12) శ్రీ వీరమనేని సోమేశ్వరరావు గారు




*రోజూ ఒక ఆపిల్ తింటే డాక్టర్‌తో అవసరం ఉండదన్నది అందరికీ తెలుసు. అలాగే అరటి పండు కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అరటి పండ్లను తినడం వల్ల దంతాలు, ఎముకలకు చాలా మేలును చేకూర్చుతుంది. కిడ్నీల పనితీరును మెరుగుపరుస్తుంది. ఈ పండులోని యాంటీ ఆక్సిడెంట్స్ వల్ల అంతర్గత ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే కణజాల నష్టాన్ని తగ్గించడానికి దోహదపడతాయి. బీపిని తగ్గించడంతో పాటు చర్మ సంరక్షణిగా కూడా ఈ పండు ఎంతగానో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా గర్భిణులకు తక్షణ శక్తినివ్వడంతో పాటు పిండ అభివృద్ధికి సహకరిస్తుంది.*

కూకట్‌పల్లిలో పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్

# ఆధునిక సదుపాయాలతో పాఠశాల నూతన భవనం

## ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ సొంత నిధులతో ఏర్పాటు

శాసనమండలి సభ్యుడు కుర్మయ్యగారి నవీన్‌కుమార్ సొంత నిధులతో నిర్మించనున్న ప్రభుత్వ ప్రాథమిక పాటశాల భవన నిర్మాణ పనులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్, తండ్రి కుర్మయ్యగారి కొండల్‌రావు, తనయుడు హర్షిత్‌లు ప్రారంభించారు. పాఠశాలలో చిన్నారులచే అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ.. కూకట్‌పల్లి గ్రామంలో శిథిలా వస్తకు చేరిన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్ తల్లి సుశీలమ్మ పేరుమీద నిర్మించడానికి ముందుకొచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్సీ సొంత ఖర్చులతో నిర్మిస్తున్న పాఠశాల భవనంలో అత్యాధునిక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసేందుకు ముందుకొచ్చిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌ను ఎమ్మెల్యే కృష్ణారావు అభినందించారు. ఇప్పటికే రాజీవ్‌గాంధీనగర్‌లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ నిర్మించిన పాఠశాల భవనాన్ని మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభించనున్నట్లు తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తూ కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీషాబాబురావు, సబీహా గౌసుద్దీన్, మందడి శ్రీనివాస్‌రావు, ముద్దం నర్సింహ యాదవ్, పండాల సతీశ్‌గౌడ్, ఎంఈవో ఆంజనేయులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ●

# చైర్మన్‌గా జస్టిస్ పి.నవీన్‌రావు



రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ పి. నవీన్‌రావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా ఉన్న జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ప్రధాన న్యాయమూర్తిగా నియమితులు కావడంతో తరువాతి స్థానంలో ఉన్న జస్టిస్ నవీన్‌రావును ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్‌గా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కొనసాగుతారు. జ్యుడిషియల్ అకాడమీ అధ్యక్షుడిగా జస్టిస్ షమీమ్ అక్తర్, హైకోర్టు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్‌గా జస్టిస్ అభిమనంద్ కుమార్ నియమితులయ్యారు. ●

# ప్రతిష్టాత్మక MRCOG పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన
# డా. పొన్నమనేని అనూష రావు


గైనకాలజీ విభాగంలో రాయల్ కాలేజ్ యుకె నిర్వహించే MRCOG పరీక్ష చాలా క్లిష్టమైనది మరియు ప్రతిష్టాత్మకమైనది. ఈ పరీక్షలో డా. పొన్నమనేని అనూషరావు ఉత్తీర్ణత సాధించారు. ప్రపంచ వ్యాప్తంగా మరియు మన దేశం నుంచి కూడా చాలా మంది వైద్య విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడానికి పోటీ పడతారు. ఇంతటి పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించటం అనూషరావు యొక్క కార్యదక్షత, పట్టుదల మరియు ప్రతిభకి నిదర్శనం. దీని ద్వారా ఆమె ప్రతిష్టాత్మక రాయల్ కాలేజ్, యుకెలో Obstetrics and గైనకాలజీలో సభ్యత్వం సాధించారు.

డా. అనూష రావు, శ్రీ పొన్నమనేని శ్రీనివాస్ రావు మరియు శ్రీమతి లక్ష్మిగార్ల సంతానం. ప్రాథమిక విద్య మంచిర్యాల్, సెకండరీ స్కూలు విద్య St. Ann's Tarnaka, Hyd. లో పూర్తి చేశారు. కామినేని వైద్య కళాశాల, నార్కట్ పల్లిలో ఉచిత వైద్య సీటును సాధించి వైద్య విద్యనభ్యసించారు. తదుపరి చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాల కరీంనగర్‌లో గైనకాలజీ విభాగంలో ఎం.ఎస్.పూర్తి చేశారు. ఈమె గైనకాలజీ ఫెల్లోషిప్ న్యూయార్క్‌లో చేశారు.

కొంత కాలం పాటు అపోలో హాస్పిటల్ మరియు రెయిన్‌బో హాస్పిటల్‌లో పని చేసిన డా. అనూష రావు



ప్రస్తుతం యశోద హాస్పిటల్ సికింద్రాబాదులో కన్సల్టెంట్ గైనకాలజిస్ట్‌గా పని చేస్తున్నారు. డా. అనూషరావు గారి భర్త డా. ఏనుగు గౌతంరావుగారు మెడికల్ ఆంకాలజిస్ట్‌గా పలు ఆసుపత్రులలో సేవలు అందిస్తున్నారు. ●








# వరదవెల్లి పద్మనాయక వెలమ ఆత్మీయ సమ్మేళనం

జూలై 24వ తేదీన కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్ 2లో దాదాపు 300 మందితో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ గ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయిన్‌పల్లి మండలం మిడ్‌మానేరు రాజరాజేశ్వరి రిజర్వాయర్ సమీపంలో ఉండి, 13 ముంపు గ్రామంలో ఒకటిగా ఉండి, రెండు కిలోమీటర్ల పరిధిలో నిర్వాసితులకు పునరావాస నూతన వరద వెల్లి గ్రామంగా సంతరించుకున్నది. నిర్వాసితులలో చాలామంది జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా వృత్తి, ఉద్యోగ, వ్యాపార రీత్యా స్థిరపడినారు. వరదవెల్లిలో నూటికి పైగా వెలమ కుటుంబాలు ఉన్నాయి. మరి ముఖ్యంగా ఈ గ్రామంలో ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సర్పరూప శయన దత్తాత్రేయ దేవాలయము ఈ గ్రామంలోని గుట్టపై వెలసినది. ఈ ప్రత్యేకత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది భక్తులను ఆకర్షిస్తూ ప్రతి సంవత్సరం దత్త జయంతి రోజున ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ ఉత్సవాలకు వేలాదిమందిగా భక్తులు తరలివస్తారు. తద్వారా ఇది ఒక గొప్ప ఆధ్యాత్మిక పర్యాటక స్థలంగా మారుతున్న క్రమంలో రాజరాజేశ్వరి రిజర్వాయర్ నిర్మాణం వలన ఈ గుట్ట కూడా చుట్టూ వరదనీటితో నిండిపోయి భక్తులకు దర్శన భాగ్యం లేకుండా పోయింది. గ్రామంలో మొదటి నుండి ఇప్పటివరకు వ్యవసాయంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెలమలదే పైచేయిగా ఉంది. ధైర్యం దాతృత్వంతో అందరి గ్రామస్తులకు అందుబాటులో ఉండి ఆత్మవిశ్వాసాన్ని భరోసా కల్పిస్తూ, అందర్నీ అక్కున చేర్చుకొని అన్నింటా ముందుంటున్నారు. నాయకత్వ లక్షణాలతో ఒప్పించి మెప్పించి గ్రామంలోని ఇతర అన్ని సామాజిక వర్గాలకు అండదండగా పెద్ద దిక్కుగా నిలుస్తున్నారు. వెలమలు రాజరాజేశ్వరి డ్యామ్ వలన పునరావాస వరద వెల్లిలో అందరికీ ఇంటి స్థలం ఇచ్చినప్పటికీ కొంతమంది మాత్రమే ఇండ్లు నిర్మించుకొని నివసిస్తున్నారు. మిగతావారు ఇతర ప్రదేశాలలో స్థిరపడినారు. ఈ నేపథ్యంలో గ్రామ వెలమలంతా వరదవెల్లిలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పరచుకొనే ఆలోచన కొద్దిమంది యువకులలో జనించి కమిటీ ఏర్పరచుకొని అందరితో చర్చించి ఒప్పించి జులై 24న ఆదివారం రోజున నిర్వహించాలని ఏకగ్రీవంగా గ్రామంలో నిర్ణయం తీసుకున్నారు. కొంతమంది గ్రామ వెలమ దాతల ఆర్థిక సహాయంతో గ్రామ ప్రభుత్వ రిటైర్డ్ లెక్చరర్, కామారెడ్డి వెలమ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు, శ్రీ పీచర దామోదర్‌రావు గారి సలహాలతో కమిటీ సభ్యులుగా పీచర నరేందర్‌రావు పద్మనాయక కరీంనగర్ ఈసీ మెంబర్ మరియు డాక్టర్ పీచర వేణుగోపాల రావు కోరుట్ల బీఈడీ కళాశాల ప్రిన్సిపల్

మరియు ప్రముఖ కాంట్రాక్టర్ పీచర సంపత్‌రావు, ప్రముఖ బిల్డర్ రామ్ గోపాల్‌రావు, రియల్ ఎస్టేట్ వ్యాపారి పీచర రవీందర్రావు (రఘు) కమిటీగా ఏర్పడ్డారు. అందరి అడ్రస్‌లు ఫోన్ నెంబర్లు సేకరించి ప్రతి ఒక్కరికి ఫోన్ చేసి ఆప్యాయంగా పలకరించి, ఆహ్వానించి చక్కని ఏర్పాట్లతో పసందైన పలు రకాల నోరూరించే వంటకాలు, అనేక సాంస్కృతిక కార్యక్రమాలు రూపకల్పన చేసి పకడ్బందీగా ఏర్పాటు చేశారు. అయితే ఈ సమయంలో భారీ వర్షాలతో సతమవుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కార్యస్థలాన్ని వరదవెల్లి నుండి అందరు ఏకాభిప్రాయంతో కరీంనగర్ పద్మనాయక ఫంక్షన్ హాల్ 2కి మార్చినారు. ఇక్కడ కూడా చక్కని ఏర్పాట్లతో ఘనంగా నిర్వహించి ఉత్సాహంతో ఉల్లాసంగా ఆటపాటలు కేరింతలతో ప్రాంగణం మారుమోగి పోయింది. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన సమ్మేళనంలో చిన్నారుల నుండి 90 సంవత్సరాల వృద్ధుల వరకు కుటుంబ సమేతంగా పురుషులు, మహిళలు తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొని కనులవిందు చేశారు. మహిళలతో జై శ్రీమన్నారాయణ, విష్ణు సహస్రనామ పట్టణంతో ప్రారంభమైన కార్యక్రమం ఆటపాటలతో, డ్యాన్సులతో మహిళల దాండియా నృత్యాలతో ఆహుతులను ఉర్రూతలూగించింది. సబికులను ఉద్దేశించి శ్రీ పీచర దామోదర్‌రావు, మాజీ సర్పంచ్ శ్రీ పీచర మాధవరావు, లెక్చరర్ శ్రీ పీచర రవీందర్రావు, శ్రీమతి పీచర కళ్యాణి శ్రీనివాసరావు ప్రసంగించి ఆత్మీయ సమ్మేళన ఆవశ్యకత ఉద్దేశ్యము గురించి చక్కగా వివరించారు. కార్యక్రమ వేదిక నుండి డాక్టర్ పీచర వేణు గోపాలరావు బిఈడి కళాశాల ప్రిన్సిపల్ కార్యక్రమ వ్యాఖ్యాతగా నిర్వహిస్తూ పాత కొత్త భవిష్య వరదవెల్లి నేలతల్లి పేర అనుభవాన్ని, ఆశయాలని వివరిస్తూ స్వయంగా రచించి పాడిన పాట వృద్ధులను భావావేశానికి గురిచేసింది. యువకులందరినీ



భవిష్యత్ కార్యోన్ముఖులుగా తీర్చిదిద్దడానికి గట్టి సందేశాన్ని ఇచ్చి స్ఫూర్తిని రగిలించింది. భోజన విరామం తర్వాత కుటుంబ పరంగా వేదిక పైకి వచ్చి వారి వివరాలు స్వయంగా తెలిపి సభికులకు పరిచయం చేసుకున్నారు. కుటుంబ మరియు గ్రూప్ ఫోటోలు దిగి మధురస్మృతిగా మలుచుకున్నారు. కార్యక్రమంలో ప్రతి కుటుంబాన్ని వేదిక పైన ఆత్మీయ జ్ఞాపకతో నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. టీచర్ల విష్ణు ప్రసాద్‌రావు రియల్ ఎస్టేట్ వ్యాపారి వందన సమర్పణ తో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామస్తులందరూ చివరగా అందరితో అలాయి భలాయి తీసుకొని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించి, ఇలాంటి ఆత్మీయ కలయికను ప్రతి సంవత్సరం నిర్వహించుకుందామని మళ్లీ మళ్లీ కలిసి మన ఐకమత్యంతో వరదవెల్లికి మంచి పేరు తీసుకువస్తామని, విడువలేక కదలలేక వీడ్కోలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐవా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీచర రామ్మోహన్ రావు నీల్కమల్ సికింద్రాబాద్ డిస్ట్రిబ్యూటర్, రోచన ఇండస్ట్రీస్ హైదరాబాద్ అధినేత పీచర వేణుగోపాలరావు తోపాటు ఇతర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. ●





# వరదవెల్లి పద్మనాయక వెలమ సంక్షేమ సంఘం కార్యవర్గం ఏకగ్రీవం



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లి మండలం వరదవెల్లి గ్రామ పద్మనాయక వెలమ సభ్యులు ఆగస్టు మూడో తేదీన సమావేశమై వరదవెల్లి గ్రామ వెలమల అభ్యున్నతికోసం పాటుపడడానికి సంక్షేమ సంఘ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీచర దామోదర్ రావు రిటైర్డ్ లెక్చరర్, కామారెడ్డి పద్మనాయక వెలమ మాజీ అధ్యక్షులు, రామ్మోహన్ రావు AIVA (Nil kamal) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌరవ సలహాదారులుగా, అధ్యక్షులుగా పీచర సంపత్‌రావు, ఉపాధ్యక్షులుగా పీచర నరేందర్‌రావు EC మెంబర్ కరీంనగర్, ప్రధాన కార్యదర్శిగా పీచర వేణుగోపాలరావు BEd కళాశాల ప్రిన్సిపాల్, కోశాధికారిగా బొమ్మెన రాంగోపాల్ రావు, సంయుక్త కార్యదర్శిగా విష్ణు ప్రసాద్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీచర రవీందర్రావు (రఘు), కార్యవర్గ సభ్యులుగా పీచర శ్రీనివాస రావు బజాజ్, పీచర రవీందర్రావు లెక్చరర్, పీచర మధుకర్‌రావులు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సంపత్‌రావు, వేణుగోపాల్ రావులు మాట్లాడుతూ కార్యవర్గ మరియు గ్రామ వెలమల సంపూర్ణ సహకారంతో సంఘ అభివృద్ధికి కృషి చేస్తామని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ●

# MECలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన మేన్నేని లక్ష్మి




కుమారి మేన్నేని లక్ష్మి సమైక్య 2021-22 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ MEC మెదటి సంవత్సరంలో 500కుగానూ 494 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే MEC విభాగంలో రెండవ స్థానంలో నిలిచింది. తన బాల్యం జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామము తన తాతగారు కీ॥శే॥లు శ్రీ మేన్నేని ధర్మారావు గారు తన జీవితం మొత్తం ప్రజాసేవలో గడిపారు. తండ్రి శ్రీ మేన్నేని తిరుమల రావు గారు మెడికల్ షాప్ నిర్వాహకులుగా, తల్లి శ్రీమతి మేన్నేని స్వాతి గారు మీసేవ నిర్వాహకురాలు. తన విద్యాభ్యాసం LKG నుండి 3వ తరగతి వరకు కొండాపూర్ గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యామందిర్ పాఠశాలలో చదివి 4వ తరగతి నుండి 8వ తరగతి వరకు జగిత్యాలలోని మానస ప్రైమరీ స్కూల్ నందు చదివి, ఉన్నతమైన విద్యకై విజ్ఞాన్ ప్రభోదనందన్ ప్రశాంతి నికేతన్ ఘట్కేసర్ హైదరాబాద్ నందు CBSCలో 9వ, 10వ తరగతి చదివినది. ఇంటర్మీడియట్ హైదరాబాద్ GYANVILLE అకాడెమీలో చదివి స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించినది. చిన్నతనం నుండి అన్ని తరగతులలో ముందంజలో ఉండే లక్ష్మి సమైక్య CLAT-2022 పరీక్షలలో నల్సార్ విశ్వవిద్యాలయంలో సీటు సంపాదించి లాయరుగా సామాన్య ప్రజలకు సేవ చేయాలన్నదే లక్ష్యంగా పెట్టుకున్నది.

(పుస్తక సమీక్ష)

# శ్రీమతి – శ్రీ చింతపల్లి ప్రమీల – నర్సింగరావుగారల

# జీవిత స్మృతులు

మానవ గుణగణాలను, ఔన్నత్యాన్ని, విద్యాధిక్యతను, లౌకిక జ్ఞానమును, కృషిని అధిరోహించిన శిఖరాలను, పొందిన అనుభూతులను, కష్టసుఖాలను, ఆధ్యాత్మిక భావనలను, పూర్వీకుల ప్రతిభను భావాలను ప్రస్తుత తరం వారికి మరియు ముందు తరాల వారికి అందింపజేసేదే జీవిత చరిత్ర. అటువంటి విశేషములతో చీటి వంశ చరిత్రను మరియు చింతపల్లి వంశ చరిత్రను తెలియజేస్తూ అందులో శ్రీమతి శ్రీ చింతపల్లి ప్రమీల – నర్సింగరావు గారల జీవిత విశేషములను క్రోడీకరించి అందజేయాలన్న ప్రమీల గారి ప్రయత్నవే ఈ చిన్న గ్రంథ రూపంలో గత జూన్‌లో ఆవిష్కరింప బడింది.




ఒక్కోసారి పూర్వపు సంఘటనలను బంధుమిత్రులతో పంచుకొన్నప్పుడు "ఆరోజులే వేరు. ఆ ఆప్యాయత, ప్రేమానురాగాలు, ఐకమత్యము ఎలా ఉండేవో ఈ తరం వారికి తెలియదులే" అంటూ ఉంటారు. ఈ మాటలనే ప్రేరణగా తీసుకుని తన జీవన స్మృతులను పుస్తక రూపంలో తీసుకు రావాలన్న ఆలోచనే ప్రమీలగారి కోరికగా మారింది. ఎనగర్ గ్రామానికి చెందిన చీటి శ్రీనివాసరావు – రాధమ్మగార్లకు 1940 జులై 18న జ్యేష్టపుత్రికగా జన్మించిన ప్రమీల పుట్టి పెరిగిన గ్రామ పరిస్థితులను, ఆనాటి సమిష్టి కుటుంబాలలో నున్న బాంధవ్యాలను చదువులు పూర్తి చేసుకొని పుట్టి నుండి మెట్టినింటికి అడుగిడిన అనుభవాలను నెమరు వేసుకుంటూ అమలు పర్చినట్టుగా అనిపిస్తుంది. ముఖ్యంగా ఇది చదువు చున్నట్లు కాకుండా ప్రమీల చెబుతుంటే వింటున్న అనుభవాన్ని ఇస్తుంది.

శ్రీనివాసరావుగారి తండ్రి చీటి రామారావు వందల ఎకరాల భూస్వామి. వారి ఏడుగురు కుమారుల్లో కనిష్టుడు శ్రీనివాసరావు. రైతుకుటుంబం, కష్టజీవి, సేవాభావం లక్షణాలతో ఉన్నందున గ్రామంలో మంచి గుర్తింపు లభించింది. అంతేకాకుండా 1950లో ప్రారంభమైన పద్మనాయక హాస్టల్ కమిటీ సభ్యుడుగా ఎంపికయ్యారు. అందువలన తన కుమార్తె ప్రమీల ఆనాటి ఐదుగురు హాస్టల్ విద్యార్థినుల్లో ఒకరుగా అందులో చేరింది. హాస్టల్‌లో ఉంటూ చురుకైన విద్యార్థి అనిపించుకున్న ఆమెకు మిగతా విద్యార్థినుల బాధ్యతను కమిటీ సభ్యులు అప్పగించారు. ఆ విధంగా ఒకరకమైన నాయకత్వ లక్షణాలు అలవడినవి. కరీంనగర్‌లో ఎస్.ఆర్.ఆర్. కళాశాలలో బి.ఎ. చేస్తున్నప్పుడు ప్రిన్సిపాల్‌గా నున్న విశ్వనాథ సత్యనారాయణగారి శిష్యురాలుగా తెలుగులో కొంత ప్రావీణ్యతను సంపాదించడమే కాకుండా సిరిసిల్ల తాలూకాలో మొదటి మహిళా గ్రాడ్యుయేట్ అనిపించుకుంది.

వేములవాడ సమీపంలోని సంకేపల్లి గ్రామ నివాసులైన చింతపల్లి రాజేశ్వర్‌రావు–లక్ష్మీబాయి గార్ల కుమారుడైన నర్సింగరావుగారు తన డిగ్రీ తర్వాత ఎ.జి. ఆఫీసులో ఉద్యోగిగా చేరారు. ఆ తరువాత రెండేళ్లకు పరిశ్రమల శాఖలోకి మారి అందులో చేస్తుండగా ఒకానొక సందర్భంలో




కుటుంబ సభ్యులతో ప్రమీలగారు

హాస్టల్లో ఉన్న ప్రమీలను చూడ్డం ఫలితంగా ప్రేమగా మారి పెళ్లి వరకు రావడం, పెద్దల ఆమోదంతో 1961లో చీటి వారి ఆడపడచు చింతపల్లి వారింట పెద్ద కోడలిగా అడిగిడింది.

ప్రమీలకు పెళ్లయిన ఏడాదిలోగా ఉద్యోగం రావడం, మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా చేరడం జరిగిపోయాయి. ఆవిడ ఏ పాఠశాలలో పని చేసినా విధి నిర్వహణలో విద్యార్థుల మన్ననలను పొందడమే కాకుండా పాఠశాలను ప్రగతి పథంల నడిపించగలిగారు. 36 ఏళ్ల ఉద్యోగ ప్రస్థానంలో ఎందరో విద్యార్థులను తీర్చిదిద్ది తన సంకల్ప సిద్ధి ఫలించి తన ప్రయత్నం ధన్యమైందన్న తృప్తిని మిగుల్చుకున్నారు.

ప్రమీల - నర్సింగరావులకు ముప్వురు సంతానం. అందరూ ప్రయోజకులై స్థిరపడి ఉన్నారు. వీరి ప్రథమ పుత్రిక పద్మజ వివాహము పుల్లూరు గ్రామానికి చెందిన వెంగళరావు-లక్ష్మీదేవిల కుమారుడైన చెన్నాడి సుధాకర్‌రావుతో జరిపించారు. ఏకైక కుమారుడు వేణుమాధవరావు ఇంజనీర్‌గా చేస్తుండగానే రాయదరి గ్రామానికి చెందిన చికానాల లక్ష్మీ- సుగుణాకర్‌రావుల పుత్రికయైన వాణిని సహధర్మచారిణిగా స్వీకరించారు. కనిష్ఠ పుత్రిక శ్రీదేవి నాగర్ కర్నూల్ జిల్లా కోడేర్ గ్రామానికి చెందిన రంగినేని దయాకర్‌రావుకు అర్ధాంగియై తన కుటుంబంతో అమెరికాలో సెటిల్ అయ్యారు.

ఈ సంచికలో ప్రమీలగారు చీటి మరియు చింతపల్లివారి వంశవృక్షాలను వివరించడమే కాకుండా తనకు సంబంధించి నంతవరకు ఉన్న బందుగణాన్ని క్లుప్తంగా పరిచయం చేయగలి గారు. ఇంకా ఇందులో వీరి కృషి, పట్టుదల, క్రమశిక్షణ, సాంఘిక సేవా దృక్పథమను కొనియాడుచు ఉపాధ్యాయులు, విద్యార్థులు, రచయితలు నాటి సంఘటనలు గుర్తు చేసుకుంటూ వ్యక్తపరచిన స్పందనలు, బంధుమిత్రులు, మనమలు, మనవరాండ్ర శుభాభినందనలు, ప్రశంసలు చూడవచ్చు.

స్వతహాక ఆధ్యాత్మిక భక్తి పరాయాణురాలైన ప్రమీలగారు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి గారి ప్రియభక్తురాలుగా ఎన్నోమార్లు తరించి దివ్యానుభూతిని పొందగలిగారు. కాబట్టి చివరగా ఇందులో స్తోత్రాలు, శ్లోక అష్టకాలు, భజనలు మరియు మంగళహారతుల పాటలతో ముగింపు పలుకుతుంది. ●



RVR
Mother & Child Hospital
RVR
Mother & Child Hospital
డా॥ ఆర్.వి.చాణక్య గారు
పిల్లల వైద్యనిపుణులు
MBBS,DCH,(PEDIATRIC INTENSIVIST) KEM PUNE
(REGD.NO 80889)
డా॥ ఆర్.సాహితి రావు గారు
గర్భిణీ స్త్రీల మరియు సంతాన సాఫల్య వైద్య నిపుణులు
MBBS,(KMC WARANGAL), MS OBG
(REGD.NO 01255)
ఆర్.వి.ఆర్
మాత & శిశువు హాస్పిటల్
ఇప్పుడు మన గజ్వేల్ లో
ఆర్. సీతారామారావు
B.A., LL.B.
Director of RVR Hospital
Our Facilities:
* Emergency Medicine
* Obstetrics & Gynaecology
* Infertility Treatment
* Gynaec Laparoscopic Surgeries
* General Pediatrics
* Anaesthesiology
* NEONATOLOGY (NICU)
* Pediatric Intensive Care Unit (PICU)
* Pediatric Surgery
* Clinical Laboratory
* Radiology - CTG/NST 2D Echo, X-Ray, Audiometry USG, EEG
* Ambulance
* Dietetics
* Speech & Language Therapy
* Behavioural Therapy
* Physiotherapy
24/7 Emergency Services
08454 245011, 9963567890, 9392070985
Opp: Geethanjali Jr. College, PIDICHED ROAD, GAJWEL




**RNI NO. APTEL/2002/8960**

**PRINTED MATTER**

**If Undelivered Please Return to :**
**VELAMA VAIJAYANTHI**
**ALL INDIA VELAMA ASSOCIATION**
**3-6-432, Himayathnagar,**
**Hyderabad - 500 029**
**Ph : 040-2763 7694**